Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

విలేఖర్లు కావలెను

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో
జిల్లాలు,నియెజకవర్గాలు
మండలాల వారీగా
" సత్యమేవ జయతే "
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను

ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు

J.BHASKER
Managing Director
PH ; 9398191920

P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767

SHADNAGAR

సంపుటి : 01 సంచిక : 157 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 15-06-2025 పేజీలు :12 వెల :2/-

- కేంద్ర హెూంశాఖ కార్యదర్శి నేతృత్వంలో ఏర్పాటు
- ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి దారితీసిన కారణాలను వెలికి తీయనున్న కమిటీ
- భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారణా చర్యలను సూచించనున్న కమిటీ మూడు నెలల్లో నివేదిక
- డిఎన్ఏ పరీక్షల అనంతరం 11మంది మృతుల గుర్తింపు
- కొనసాగుతున్న డ్రీమ్ లైనర్ పరీక్షలు'

## విమాన ప్రమాదంపై

# ప్రత్యేక కమిటీ

## 270-కి చేరిన మృతుల సంఖ్య



న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను కేంద్ర పౌర విమానయానశాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నా యుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో స మీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనాస్థలిలో సహాయ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సం యుక్తంగా స్పందించినట్టు పేర్కొన్నారు. " సంఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలిం చాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐ దుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చే శాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్‌బాక్స్ దొరికింది.

2



# హాలీవుడ్‌ను తీసుకురండి

- ఐటి, ఫార్మా పరిశ్రమలకు ఇచ్చినట్లే ప్రోత్సాహకాలు ఇస్తాం
- హాలీవుడ్‌ను, బాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకురండి
- సినీ పరిశ్రమను కాంగ్రెస్ సర్కార్ ప్రోత్సహిస్తుంది
- పైకి కఠినంగాకనిపిస్తున్నా సినీ పరిశ్రమను అభివృద్ధి చేయడమే మా అభిమతం
- గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి హీరో అల్లు అర్జున్‌కు స్వయంగా షేక్‌హ్యాండ్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన సిఎం

## ప్రతిఘటిస్తున్నది మేము.. సాగిలపడింది మీరు

-నాడు జగన్ సర్కార్‌తో బిఆర్ఎస్ కుదుర్చుకున్న లోపాయికారిఒప్పందాలే తెలంగాణకు శాపంగా మారాయి
-బనకచర్లనుతిరస్కరించాలని జనవరిలోనే కేంద్రానికి లేఖ రాశాం
- జూన్ 13నమరోసారి లేఖ రాశాం
- డిపిఆర్ ప్రతిపాదనలను అడ్డుకోవాలని,టెండర్లను రద్దు చేయాలని కోరాం



హైదరాబాద్:గోదావరి లింక్ ప్రాజెక్టును గట్టిగా ప్రతిఘటించిందే తమ ప్రభుత్వమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ప్రకటనపై మంత్రి ఉత్తమ్ తీవ్రంగా స్పం దించారు. బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కె సిఆర్, ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహ న్ రెడ్డి లోపాయికారిగా కుదుర్చుకున్న ఒప్పందాలు తెలంగాణకు శాపంగా మారాయని విమర్శించారు. ఏపి సిఎం నిధుల కోసం రాసిన లేఖపై తాను జనవరి 22 నే కేంద్రానికి రాసిన లేఖను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

మిగతా 2లో

## బనకచర్లపై కళ్లు తెరవండి



హైదరాబాద్: కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలాంటిదేనని మాజీ మం త్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపి సర్కారు ముందుకెళ్తుంటే తెలంగాణ సిఎం, ఇరిగేషన్ శాఖ మం త్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గో దావరి -బనకచర్ల లింక్ ప్రాజెక్టులపై తెలంగాణ భవన్‌లో శనివారం హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇ చ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్ర భుత్వంపై ఆయన పలు విమర్శలు గు ప్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ నకచర్ల ప్రాజెక్టు నిర్మాణ పనులను చు రుగ్గా చేపడుతుంటే, మన ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వ మా లేక చంద్రబాబు డైరెక్షన్‌లో నడుస్తున్న ప్రభుత్వమా? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఈ నెలాఖరు నాటికి

మిగతా 2లో



## వచ్చే ఎన్నికల్లో బిసి సిఎం ఖాయం

హైదరాబాద్ : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పిసిసి అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలకు అతీతంగా బిసిలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైన ఉందని అయన పిలుపునిచ్చారు. శనివారం నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మధ్యప్రదేశ్ ఐఏఎస్ అధికారి (ప్రిన్సిపల్ సెక్రెటరీ) పరికిపండ్ల నరహరి, అడ్వకేట్ పృద్వీరాజ్‌సింగ్ పరమాల్ రచించిన "ఓబిసిల పోరుబాట" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిసిల్లో ఐక్యత లోపించిందని, రాష్ట్రంలో కులగణన తర్వాత మెజారిటీగా ఉన్న బిసిలు ఒకతాటిపైకి వచ్చి పార్టీలకు అతీతంగా ఐక్యంగా పనిచేయాలని కోరారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్రం తీసుకున్న

మిగతా 2లో

## జీ 7 సదస్సుకు హాజరు కానున్న ప్రధాని మోడీ



ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆదివారం మూడు దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్తున్నారు. సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో ఐదు రోజుల పాటు పర్యటించనున్నారని కేంద విదేశాంగ మంత్రిత్వశాఖ శనివారం అధికారికంగా వెల్లడించింది. ఈ నెల 15,16 తేదీల్లో సైప్రస్‌లో పర్యటిస్తారు. 16,17 తేదీల్లో కెనడా లోని జీ7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియాలో పర్యటిస్తారు. సైప్రస్ అధ్యక్షుడు నికొస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధాన

మిగతా 2లో



## పశ్చిమాసియాలో ఆరని యుద్ధ జ్వాల

ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పరం భీకర దాడులు మరో ఇద్దరు ఇరానీ కమాండర్ల హతం ఇరాన్ దాడుల్లో ముగ్గురు ఇజ్రాయెలీలు మృతి డజన్ల సంఖ్యలో క్షతగాత్రులు నివాస ప్రాంతాలపై దాడులు ఆపకపోతే టెహ్రాన్ మండిపోతుందంటూ ఇజ్రాయెల్ హెచ్చరికటెహ్రాన్: ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నె లకొన్నాయి. తాజాగా శనివారం ఇజ్రాయెల్ మరోసారి జరిపిన క్షిపణిదాడుల్లో ఇరాన్ మరో

మిగతా 2లో

## సీఎంపై కేసు పెట్టకూడదని బీఎన్ఎస్ఎస్ చట్టంలో ఎక్కడైనా ఉందా..?



- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వంతో పాటు రాష్ట్ర పోలీసుల తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2025 జనవరి 28న ఫార్ములా ఈ కేసులో సీఎం రేవంత్ రెడ్డి వల్ల రాష్ట్రానికి రావాల్సిన వేలాది కోట్ల రూపాయాల ఆదాయానికి గండి పడిందని నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. కానీ ఇంత వరకు సీఎంపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. కనీసం పోలీసులు ఫిర్యాదుదారునైన తనను విచారించకుండానే కేసు క్లోజ్ చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.సీఎం లేదా హెూంమంత్రి మీద కేసు పెట్టకూడదని బీఎన్ఎస్ఎస్ చట్టంలో ఎక్కడైనా ఉందా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. ఉల్టా.. చేయని నేరానికి, ఫార్ములా వ్యవహారంలో ఒక తుఫైల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేటీఆర్‌కు నోటీసుల మీద నోటీసులు పంపుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? సీఎంకు ఒక రూల్.. సామాన్యులకు మరో రూలా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

సత్యమేవ జయతే



# విమాన ప్రమాదంపై ప్రత్యేక కమిటీ

దానిని విశ్లేషించిన తరువాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుంది. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురు చూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదం లోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగావిచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతే కాకుండా బోయింగ్787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం " అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు.

# హాలీవుడ్‌ను తీసుకురండి

హైదరాబాద్: హాలీవుడ్ అంటే అమెరికా, బాలీవుడ్ అంటే ముంబై అనే పరిస్థితిని ఇక నుంచి మర్చిపోయి.. అ సలు సినిమా అంటేనే హైదరాబాద్ అనే స్థాయికి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమం త్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. దీనికి ద ర్శకుడు రాజమౌళి బాధ్యత తీసుకోవాలని కోరారు. భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ అని సిఎం వ్యాఖ్యానించారు. ప్రపంచం గర్వించే స్థాయికి తె లుగు సినిమా ఎదిగిందని ప్రశంసించారు. అలాంటి తెలుగు సినిమాకు హైదరాబాద్ వేదిక కావడం గర్వంగా ఉందని అన్నారు. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటే శ్, పవన్ కల్యాణ్, మహేశ్ బాబు, అల్లు అర్జున్ వంటి నటులు వారి వారి స్థాయిలో తెలుగు సినిమా స్థాయిని పెంచారని చెప్పా రు. సినిమా పరిశ్రమను కాంగ్రెస్ ప్రభు త్వం ఎప్పుడూ గౌరవిస్తుందని, ఏం కావాలన్నా ఇస్తామని అన్నారు. తెలంగాణ గద్ద ర్ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హై టెక్స్‌లో ఘనంగా జరిగింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ము ఖ్య అతిథులుగా హాజరై అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఎఫ్‌డిసి చై ర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డిసి ఎండి హ రీష్ జ్యోతి, సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణిరత్నం, సుహాసిని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భం గా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, గద్దర్ అవార్డు అందుకున్న సినీ ప్రముఖులు అం దరికీ ఈ సందర్భంగా శు భాకాంక్షలు చె ప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమ ను గౌరవించి 1964లో నంది అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని, ఆ అనవాయి తీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిందని అన్నా రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత గద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది సినీ పరిశ్రమ అభివృద్ధి కోసమే అని చెప్పారు.ఎక్కువ తక్కువ అనే తేడాలు లేకుండా అందరినీ కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని ఈ సందర్భంగా సినీ ప్రముఖులకు సిఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. తాను మరో 22 ఏండ్లు క్రియాశీల రాజకీయాల్లో ఉంటానని, సినీ పరిశ్రమకు ఏం కావాలో తనకు చెబితే ఇస్తానని అన్నారు.తాను ఏ హోదాలో ఉన్నా సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమకు అండగా ఉంటుందని, ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం ఉంటుందని ప్రకటించారు. 2047 నాటికి రాష్ట్ర ఏకానమీని 3 మిలియన్ డాలర్లకు చేరుస్తామని తెలిపారు.గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క అని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గద్దరన్న తమకు ఒక స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు. తెలిపారు. గద్దర్ అంటే చైతన్యం, గద్దర్ అంటే విప్లవం, గద్దర్ అంటే మార్పు అని, ఆయన స్ఫూర్తితోనే తాము పోరాటాలు చేశామని తెలిపారు. అలాంటి గొప్ప వ్యక్తి పేరు మీద అవార్డులు ఇవ్వడానికి తాము గర్వంగా ఫీలవుతున్నామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సినీ పెద్దల అందరి సహకారం ఉండాలని కోరారు. తెలంగాణ అభివృద్ధిలో గద్దరన్న స్ఫూర్తి ఉంటుందని చెప్పారు. సినీ అవార్డులు ఇస్తే బాగుందని నిర్మాత దిల్ రాజు ముందుగా ప్రతిపాదించారని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుంచి విడుదలైన అన్ని సినిమాలకు అవార్డులు ఇస్తున్నట్లు చెప్పారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన అందరికీ సిఎం ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతిఘటిస్తున్నది మేము.. సాగిలపడింది మీరు

ఉదహరించారు. అధికారికంగా ఉన్న అభ్యంతరాలను లేవనెత్తుతూనే జూన్ 13 నాటి ప్రతిపాదనలను తిరస్కరించడంతో పాటు డిపిఆర్ ప్రతిపాదనలను నిలువరించి టెండర్లను రద్దు చేయాలని తాను డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయ పోరాటానికి సిద్దంగా ఉందన్నారు. ఏపి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం దీనికి సంబంధించిన లేఖలను మీడియాకు విడుదల చేశారు.శుక్రవారం ఆయన రాసిన లేఖలో ఏపి ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్(డిపిఆర్) ను అడ్డుకోవడంతో పాటు ప్రాజెక్టు టెండర్లను కూడా నిలిపివేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఏపి ప్రభుత్వం దూకుడుచర్యలు తెలంగాణకు శరఘాతంగా మారుతున్నాయని, గోదావరి జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అవుతుందన్నారు. గోదావరి జల వివాద ట్రిబ్యునల్ ను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఏపి పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణాకు దక్కాల్సిన గోదావరి నదిజలాల వాటా హక్కును ప్రత్యక్షంగా దిక్కరించడమే అవుతుందని మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ఏపి ప్రభుత్వం డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్(డిపిఆర్) సమర్పించడం అంటే కేంద్ర జల వనరుల సంఘం ఆమోదించి నట్లు అవుతుందా అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖలో సూటిగా ప్రశ్నించారు. ఏపి వెనుకబాటు తనాన్ని అడ్డు పెట్టుకుని బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రంపై నిధుల కోసం వత్తిడి చేస్తూ కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపి ముఖ్యమంత్రి లేఖ రాసిన ఉదంతాన్ని మంత్రి ఉత్తమ్ ప్రస్తావించారు.ఇరురాష్ట్రాల గోదావరి నదీజలాల వాటాల ఖరారు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఏపి ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులను ఎలా ప్రతిపాదిస్తుందని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు. బనకచర్ల-గోదావరి లింక్ ప్రాజెక్టును గట్టిగా ప్రతిఘటించిందే తమ ప్రభుత్వమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటనపై మంత్రి ఉత్తమ్ తీవ్రంగా స్పందించారు. బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్, ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిలు లోపాయకారికంగా కుదుర్చుకున్న ఒప్పందాలు తెలంగాణకు శాపంగా మారాయని విమర్శించారు. ఏపి సిఎం నిధుల కోసం రాసిన లేఖపై తాను జనవరి 22 న కేంద్రానికి రాసిన లేఖను మంత్రి ఉత్తమ్ ఉదహరించారు. అధికారికంగా ఉన్న అభ్యంతరాలను లేవనెత్తుతూనే జూన్ 13 నాటి పి.ఎఫ్.ఆర్ లను తిరస్కరించడంతో పాటు డి.పి.ఆర్ ప్రతిపాదనలను నిలువరించి టెండర్ల ను రద్దు చేయాలని తాను డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయ పోరాటానికి సిద్దంగా ఉందన్నారు.తెలంగాణా నీటి హక్కుల అంశంలో ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉదాసీనతే కారణమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వంలో చేసుకున్న నీటి కేటాయింపులతోనే తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లిందన్నారు. వాస్తవానికి కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా 724 టిఎంసిలు ఉండగా 290 టిఎంసిలకు కుదించి ఏపి ప్రభుత్వానికి 512టిఎంసిల నీటిని అప్పగించిన ఘనత బి.ఆర్.ఎస్ పాలకులది అని ఆయన విమర్శించారు. వారు తీసుకున్న నిర్ణయంతోనే ఈనాడు రాష్ట్రంలో నీటి సంక్షోభానికి కారణంగా మారిందన్నారు. మచ్చుమర్రి, మాల్యల ప్రాజెక్టులకు అక్రమంగా నీటిని తరలిస్తున్న సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం టెండర్ల ప్రక్రియ సాగుతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎపెక్స్ కౌన్సిల్ ను ఎందుకు ఆశ్రయించ లేదని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు.

# బనకచర్లపై కళ్లు తెరవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా నిద్రలోనే ఉందని ఆరోపించారు. నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి కెటిఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ధ్యాస తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన లేదని హరీష్ రావు విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఇరిటేషన్ తప్ప, ఇరిగేషన్ మీద దృష్టి లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలు పదవుల కోసం తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. గోదావరి బనకచర్లకు టెండర్లు పిలుస్తుంటే సిఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కృష్ణా నీళ్ళు తాత్కాలిక ఒప్పందానికి మించి ఎపి తీసుకుపోతుంటే ఎందుకు మాట్లాడరు..గోదావరి నదిలో తెలంగాణకు ద్రోహం తలపెడితే ఎందుకు స్పందించరు..? అని అడిగారు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద తెలంగాణకు గుండు సున్నా అని వివరించారు. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే తెలంగాణకు సున్నా.. ఇదీ ఢిల్లీ పాలకుల వైఖరి అని ధ్వజమెత్తారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బిజెపి ఎంపీలు నోరు విప్పడం లేదని మండిపడ్డారు.తెలంగాణకు చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. గోదావరి -బనకచర్లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు కేంద్రానికి ఎవరు ఇచ్చారని అడిగారు. 2 టిఎంసిల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు నాయుడు 2008లో పెద్ద పోరాటం చేశారని, 200 టిఎంసిలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలని అన్నారు. మీ దోస్తానా కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడతారా..? అంటూ సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ కంటే పది రెట్ల నిధులు ఆంధ్రకి ఇచ్చినమని స్వయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆంధ్రాలో చెప్పారని గుర్తు చేశారు. కేంద్రంలో పరపతితో చంద్రబాబు పై నుండి కాకుండా పోలవరం నుండి నీళ్ళు మళ్ళించి, కేంద్రం నుండి నదుల అనుసంధానం పేరుతో నిధులు తెచ్చుకున్నారని తెలిపారు. అయినా రేవంత్ రెడ్డికి, మంత్రులకు కదలిక లేదని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికైనా కళ్లు తెరవాలని విజ్ఞప్తి చేశారు.

ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి %-% బనకచర్లను అడ్డుకోవాలని కోరారు. బిఆర్ఎస్‌కు రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యం అని, బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా తాము మద్దతిస్తామని వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీలో తీర్మానం చేద్దామంటే సహకరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రాకపోతే బిఆర్ఎస్ పార్టీ ప్రజా పోరాటానికి, న్యాయపోరాటానికి శ్రీకారం చుడుతుందని వెల్లడించారు.రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టవద్దని కోరారు. రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు బంద్ చేయాలని అన్నారు. రేవంత్‌రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోకు అంటూ హితవు పలికారు. బిజెపి, కాంగ్రెస్ ఎంపీలు మౌనం వీడి, చంద్రబాబు జల దోపిడిని అడ్డుకోవాలని కోరారు. బనకచర్ల ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అలాగే గోదావరి -బనకచర్లపై అఖిలపక్షంతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి బనకచర్ల గురించి అడగాలని హరీష్‌రావు కోరారు.బనకచర్ల ప్రాజెక్టు అంశంపై తాను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన తర్వాతే, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రికి లేఖ రాసినట్లుగా విడుదల చేశారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీరుపై ఆయన ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. గతంలో కూడా తాను ఒక అంశంపై ప్రెస్ మీట్ పెట్టినప్పుడు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాత తేదీ వేసి మీడియాకు లేఖ విడుదల చేశారని ఆరోపించారు. బనకచర్ల విషయంలో తాను శనివారం పిపిటి ఇచ్చిన తర్వాత, శుక్రవారం కేంద్ర మంత్రికి లేఖ రాసినట్లుగా శనివారం విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కు ధన్యవాదాలు అంటూ హరీష్ రావు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. లేఖలు రాసి మీడియాకు ఇవ్వడం కాదు, నిజంగా మంత్రి ఉత్తమ్‌కు చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రిని బనకచర్ల విషయంలో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు డిమాండ్ చేయమనాలని పేర్కొన్నారు.

# జూన్ 19న శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర

%భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షయాత్ర అనేక సాంకేతిక సమస్యల వల్ల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ లోపాలన్నిటినీ సరిచేయడంతో తాజాగా భారత అంతరక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) జూన్ 19న ఈ యాత్రకు బయలుదేరనున్నట్టు ప్రకటించింది. మొదట జూన్ 11న రాకెట్‌ను ప్రయోగించడానికి రంగం సిద్ధమైంది. కానీ రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీకవుతుందని తెలిసినా పట్టించుకోకుండా అలాగే రాకెట్‌ను ప్రయోగించడానికి స్పేస్‌ఎక్స్ టీమ్ నిర్ణయించింది. కానీ ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణన్ అత్యంత శ్రద్ధతో నిపుణులను అప్రమత్తం చేయడంతో ప్రయోగం ఆగిపోయి మరమ్మతులు చేపట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈనెల 11న ప్రయోగానికి ముందు బూస్టర్ టెస్ట్‌ను తనిఖీ చేస్తుండగా రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీకవుతుందని గుర్తించారు.ఇది గుర్తించకపోతే లిక్విడ్ ఆక్సిజన్ భారీగా మండుతుండడంతో రాకెట్ ప్రయోగం భారీ వైఫల్యానికి గురై ఉండేదని నిపుణులు వెల్లడించారు.బూస్టర్ ప్రవేశంలో ముందుగానే తాము లిక్విడ్ ఆక్సిజన్ లీకవుతుండడాన్ని గమనించినా, ఫాల్కన్ 9 పునర్నిర్మాణం సమయంలో పూర్తిగా మరమ్మతు కాలేదని గుర్తించామని తెలిపారు. "మేం ఇప్పుడు లాంచ్



ప్యాడ్ పైకి వెళ్లాం. తలెత్తిన సమస్యలను పరిష్కరించడంలో నిమగ్నమై ఉన్నాం. " అని స్పేస్ ఎక్స్‌కు చెందిన బిల్డ్ అండ్ ఫ్లైట్ రిలియబిలిటీ వైస్ ప్రెసిడెంట్ విలియం జెర్‌స్టెన్‌మెయిర్ తెలిపారు. ఈ పనులన్నీ ఈరోజు పూర్తి చేస్తాం. మళ్లీ ఇది సంపూర్ణ ఆకృతిని పొందుతుంది. ఒక ప్రక్షాళన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. దీనివల్ల ఆక్సిజన్ లీకైనా సమస్య ఉండదు. అందువల్ల గగనయానానికి బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నాం. " అని జెర్‌స్టెన్‌మెయిర్ వివరించారు. రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీక్ అవుతున్న సమస్యను విజయవంతంగా పరిష్కరించామని ఇస్రో వెల్లడించింది. ఈ నేపథ్యంలో కొత్త ప్రయోగ తేదీని ప్రకటించింది. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్ ' ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది.ఇందులో ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) ,ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ) భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ స్పేస్ కాప్సూల్‌ను ఫాల్కన్9 రాకెట్ నింగిలోకి మోసుకెళ్తోంది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ ప్రయోగం తొలుత మే 29న జరగాల్సి ఉండగా, వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి కారణాలతో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఈ వ్యోమనౌక భూమినుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత , అంతర్జాతీయ అంతరక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అనుసంధానం అవుతుంది. శుభాంశు బృందం అక్కడే 14 రోజుల పాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతోపాటు ప్రధాని మోడీ , పాఠశాల విద్యార్థులు, ఇతరులతో ముచ్చటిస్తారు.

# పశ్చిమాసియాలో ఆరని యుద్ధ జ్వాల

ఇద్దరు కీలక అధికారులను కోల్పోయింది. స్థానిక మీడియా ఈ మేరకు వివరాలు తెలియజేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెం దిన సాయుధ దళాల జనరల్ స్టాఫ్ నిఘా డిప్యూటీ జనరల్ ఘోలామ్రేజా మెహ్రాబీ, ఆపరేషన్ డిప్యూటీ జనరల్ మెహదీ రబ్బానీలు మృతి చెందినట్లు స్థానిక మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారికంగాఎలాంటి ప్రకటనా రాలేదు. కాగా శుక్రవారం రాత్రి ఇజ్రాయెల్ ఇరాన్ సుప్రీం కమాండర్ అయతుల్లా అల్‌ఖమేనీ నివాసం సమీపంలోను వైమానిక దాడులు జరిపినట్లు తెలుస్తోంది.

దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నా యి. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ గురువారం రాత్రినుంచి ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఇరానియన్ రెల్యూషనరీ గార్డ్ కోర్ చీఫ్ మేజర్ జనరల్ హొస్సేన్ సలామీ, సైనిక దళాల పర్యవేక్షకుడు జనరల్ మహమ్మద్ బాఘేరి,దేశ క్షిపణి కార్యక్రమఅధిపతి జనరల్ అమీర్ అలీ హాజీ జాదేతో పాటుగా పలువురు అణు శాస్త్రవేత్తలు మృతి చెందారు. మరో వైపు ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగింది. శనివారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున జరిపిన క్షిపణి దాడుల్లో కనీసం ముగ్గురు ఇజ్రాయెలీలు మృతిచెందగా డజన్ల సంఖ్యలో గాయపడినట్లు తెలుస్తోంది. కాగా గత రెండు రోజులుగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 78 మంది మృతి చెందగా, 320మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై భారీ సంఖ్యలో డ్రోన్లు, వందల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించింది.

ఈ దాడులతో ఇరాన్ రాజధాని టెల్ అవివ్, జెరూసలెం నగరాలపై ఆకాశమంతా మంటల వెలుగులు నిండుకోగా, దిగువన నివాస భవనాలను వణికి పోయాయి. దీంతో ఇప్పటికే గాజా ప్రాంతంలో ఇజ్రాయెల్ హమాస్ యుద్ధంతో భయంతో బిక్కచచ్చిపోయిన పౌరులను గంటలపాటు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవలసిందిగా ఇజ్రాయెల్ మిలిటరీ అభ్యర్థించింది. కాగా శనివారం ఇజ్రాయెల్ మరోసారి ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా పలు ప్రాంతాలపై బాబంబుల వర్షం కురిపించింది. అణు, మిలిటరీ స్థావరాలు సహా 200కు పైగా లక్షాలపై బాంబుల వర్షం కురిపించింది. ఇస్ఫహాన్ అణు కేంద్రంపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఫోర్డో అణు కేంద్రం పరిమితంగా దెబ్బతిన్నదని ఇరాన్ సైతం ధ్రువీకరించినట్లు 'ఇర్నా' వార్తాసంస్థ తెలిపింది.ఇదిలా ఉండగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య దాడులు రోజురోజుకు తీవ్రమవుతున్న నేపథ్యంలో టెల్ అవివ్ సమీపంలోని బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తదుపరి ఉత్తర్వుల దాకా మూసి ఉంచుతున్న ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. అయితే లెబనాన్, జోర్డాన్ తదితర గల్ఫ్ దేశాలు మాత్రం శనివారం తమ గగనతలాలను తిరిగి తెరుస్తున్నట్లు ప్రకటించాయి.ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌లోని భారత దౌత్యకార్యాలయం ఇరాన్‌లోని భారతీయులకు అత్యవసరంగా సంప్రదించేందుకు ఫోన్ నంబర్లతో కూడిన వివరాలను జారీ చేసింది. అంతేకాకుండా అనవసరంగా తిరగొద్దని, సేఫ్టీ ప్రోటోకాల్స్‌ను పాలించాలని సలహా ఇచ్చింది. అత్యవసరమయితే సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు o 98 9128 109 115, o98 9128109 109లను ఎంబసీ శుక్రవారం ఎక్స్‌లో ఉంచిన పోస్టులో తెలిపింది.


# వచ్చే ఎన్నికల్లో బిసి సిఎం ఖాయం

నిర్ణయం కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పకడ్బందీగా నిర్వహించిన కులగణనతో దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారిందన్నారు.ఇప్పటి వరకు రాజకీయపార్టీలు చాలా వరకు బిసిలను ఓటు బ్యాంకుగానే చూశారు, కులగణన తర్వాత మా వాటా మాకు కావాలి అనే స్థాయికి బిసిలు ఎదిగారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి సమక్షంలో రాష్ట్రంలో జరిగిన కులాల సర్వేపై దేశ వ్యాప్తంగా ఉన్న 450 పైగా కాంగ్రెస్ ప్రతినిధులకు తాను పవర్ పాయింట్ ప్రజంటేషన్(పిపిపి) ఇచ్చి సమగ్రంగా వెల్లడించినట్లు చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ అనుగుణంగా బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్ట బద్దత కల్పిస్తుందని, పార్టీ నేత రాహుల్ గాంధీ ఆశయం మేరకు కుల సర్వేను శాస్త్రీయ బద్దంగా నిర్వహించారని తెలిపారు.అడుక్కుంటే వచ్చేది కాయో, పండు కానీ పోరాడితే మాత్రం వచ్చేది మాత్రం హక్కులు, అధికారం అని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ తెలిపారు. అణిచివేతకు గురైన వారు మాత్రమే సంఘాలు ఏర్పాటు చేసుకుని తమ హక్కులు కోరుతారు, అలాంటి వారే పుస్తకాలు రాస్తారు, ఉద్యమాలు చేస్తారని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాజ్యం, రాజ్యాంగం ఎవరి చేతిలో ఉందనే దానిమీద ఆధారపడే రేపటి ఫలితాలు ఉంటాయని చెప్పిన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇంజనీరింగ్, ఐఏఎస్, డాక్టర్ ఏది కావాలన్నా మెరిట్ ఉండాలి కానీ, రాజకీయ నాయకులకు కూడా మెరిట్ ఉండాలనేది తన అభిప్రాయమన్నారు. అదికూడారాజ్యాంగ స్ఫూర్తిని సమగ్రంగా అర్థం చేసుకునే మెరిట్ కావాలి. ఒకప్పుడు విద్యార్థి సంఘాలు ఉండేవి కానీ, ఈ రోజుల్లో విద్యార్థులు కంప్యూటర్ మైకంలో పడుతున్నారన్నారు. వారిలో సామాజిక స్పృహ తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.బిసిల్లో ఆత్మ న్యూనత భావం పెరిగిపోతోందని, ఓబిసి సమాజానికి సరైన దిశ నిర్దేశం చేయాల్సిన అవసరం ఎతైన ఉందని ఓబిసిల పోరుబాట పుస్తక రచయిత, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి.నరహరి పిలుపు ఇచ్చారు. బిసిలందరూ తమ కులాలను పక్కనపెట్టి సంఘటితంగా బిసి హక్కుల కోసం ఉద్యమించాలని, సంఘటిత శక్తిగా ధ్యమిస్తే దానంతట అదే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. కేంద్రం చేసే కులగణన ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని తాను విశ్వసిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో యాభై శాతానికి పైగా ఉన్న ఓబిసిలు రాష్ట్ర చట్టసభల్లో ఆమేరకు ప్రాతినిధ్యం లేదన్నారు. వెనుకబడినతరగతుల్లో చైతన్యం నిండుగా ఉందని, అయితే కలిసి పనిచేయడంలోనే వెనుకంజవేస్తున్నారని రిటైర్డ్ ఐపిఎస్ అధికారి పూర్ణచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు.మెజారిటీ బిసిలు పాలకులుగా ఉంటే తప్ప పూర్తిస్థాయిలో న్యాయం జరిగే అవకాశం లేదన్నారు. ఇందుకు ఇటీవల రాష్ట్రంలో జరిగిన సమాచార హక్కు కమిషనర్ల నియామకాలు నిదర్శనమన్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు ఓబిసిల పోరుబాట పుస్తకంలోని తొమ్మిది అధ్యయనాలను సభకు పరిచయం చేస్తూ అందులోని ముఖ్యాంశాలను సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కుమార్, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, ప్రొఫెసర్ జయశంకర్ అధ్యయన వేదిక అధ్యక్షుడు వి.ప్రకాష్ తదితరులు పాల్గొనగా, సహ పుస్తక రచయిత అడ్వకేట్ పృధ్వీరాజ్‌సింగ్ పరమాల్ వందన సమర్పణ చేశారు.

# జీ 7 సదస్సుకు హాజరు కానున్న ప్రధాని మోడీ

మంత్రిమోడీ ఈనెల 15,16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల తరువాత లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబందాల పటిష్టతకు మోడీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16,17 తేదీల్లోకననాస్కిస్‌లో జరగనున్న జీ7 సదస్సులో మోడీ పాల్గొంటారు. జీ7 సదస్సులో మోడీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. జీ 7 దేశాల్లోని అంతర్జాతీయ సంస్థల అధిపతులతో ఇంధన భద్రత, కీలక అంతర్జాతీయ సమస్యలు, సాంకేతికత, ఆవిష్కరణలు, ముఖ్యంగా ఏఐతో అనుసంధానం , క్వాంటమ్ సంబంధిత అంశాల గురించి చర్చలు జరపనున్నారు. ప్రదాని తన తిరుగు ప్రయాణంలో భాగంగా క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారత దేశ ప్రధాని ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలు రాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోడీ సమావేశమవుతారు. యూరోపియన్ భాగస్వాములతో మరింత పటిష్టబంధాల గురించి చర్చిస్తారు.

# ఆధార్ ఫ్రీ డాక్యుమెంట్స్ అప్‌లోడ్ గడువు మరోసారి పొడిగింపు




ఆధార్‌ను అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చినగడువును భారత విశిష్టగుర్తింపు ప్రాధికార సంస్థ(యుఐడిఎఐ) మరోసారి పొడిగించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఉన్న గడువు శనివారం( జూన్ 14)తో ముగియనున్న వేళ ఈ నిర్ణయం తీసుకుంది. 2026 జూన్ 14 వరకు అంటే మరో ఏడాది పాటు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్‌లో పోస్టుచేసింది. ఆధార్‌ను అప్‌డేట్ ఉంచేందుకు డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తున్నామని, దీనివల్ల లక్షలాది మందికి ప్రయోజనం కలుగుతుందని పై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుత, కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు గాను ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది.

సత్యమేవ జయతే



## అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్..



సత్యమేవ జయతే – నిర్మల్ నిర్మల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంతోపాటు మండలంలోని సుర్జాపూర్, కడెం, బెల్లాల్ 33/11 సబ్ స్టేషన్ పరిధిలోకి వచ్చే గ్రామాలకు మెరుగైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం కృషి చేస్తుందని ఖానాపూర్ సబ్‌స్టేషన్ ఏఈ రాంసింగ్ అన్నారు. శనివారం సబ్ స్టేషన్ పరిధిలోని రహదారికి ఇరువైపులా 33/11 కేవీ వైర్లను ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను సిబ్బందిచే తొలగించారు. దీంతో ఖానాపూర్ కడెం మండలాలకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. వానాకాలం దృష్ట్యా ఇబ్బందులు తలెత్తకుండా మరమ్మత్తులు చేపట్టినట్లు ఏఈ తెలిపారు.

## కాకా సేవలు మరువలేనివి.. మైనింగ్ కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : కాకా వెంకటస్వామి సేవలు మరువలేనివని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కొనియాడారు. మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా శనివారం చెన్నూరు నియోజకవర్గ పర్యటనకు వెళ్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి కి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో పార్టీ శ్రేణులు భారీ స్వాగతం పలికారు. శాలువాలను కప్పి సన్మానం చేశారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కాక వెంకటస్వామి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . పెద్దపల్లి ప్రజలు కాక వెంకటస్వామి అంటే పార్లమెంటులోని ప్రజలందరికీ ఎంతో అభిమానం అన్నారు.

సింగరేణి సంస్థను బిఐఎఫ్ఆర్ నుండి కాపడి ఎన్టీపీసీ నుండి నాలుగువందల కోట్ల రూపాయలను కాకా ఇప్పించడం జరిగింది అన్నారు. సింగరేణి కార్మికులకు పెన్షన్ , సీఎంపీఎఫ్ సంస్థను ఏర్పాటు చేశారు. పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదంతో 40 సంవత్సరాల నుండి ఎక్కువసార్లు కాక కుటుంబమే పెద్దపల్లి పార్లమెంటులో గెలుస్తూ వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. సజ్జత్ , జగన్ , శ్రీనివాస్ , శంకర్, శ్యామ్, సంతోష్ లతోపాటు తదితన్నారు.

## రామగుండం కమిషనర్ ఆదేశాలు బేఖాతరు.. యథేచ్ఛగా నగర రోడ్లపై పశువులు



సత్యమేవ జయతే – రామగుండం రామగుండం : రోడ్లపై పశువులు కనబడితే గోశాలకు తరలించక తప్పదని ఈనెల 3వ తేదీన రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణ శ్రీ ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత పశువుల యజమానులకు సైతం హెచ్చరిక జారీ చేశారు. నగరంలోని ప్రధాన రోడ్లపై పశువులు తిష్ట వేసి ఉండటంతో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వస్తున్న ఫిర్యాదుల ఆధారంగా కమిషనర్ స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నారు. మరుసటి రోజు నుంచి ఎక్కడ పశువులు కనిపించినా గోశాలకు తరలిస్తామని స్పష్టం చేశారు.

కానీ ఇప్పటికి పది రోజులు కావస్తున్నా ఎక్కడ పశువులు అక్కడే తిష్ట వేస్తున్నాయి. ప్రధాన రోడ్లపైనే కలియ తిరుగుతున్నాయి. కమిషనర్ ఆదేశాలను అటు పశువుల యజమానులు, ఇటు మున్సిపల్ సిబ్బంది బేఖాతరు చేస్తున్నారు. ఐఏఎస్ అధికారి ఆదేశాలను సైతం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నగరపాలక సంస్థ సిబ్బంది స్పందించి రోడ్లపై తిరుగుతున్న పశువులను గోశాల కు తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

## సహాయక లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా న్యాయవాది పావని నియామకం



సత్యమేవ జయతే – కొత్తగూడెం కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా పాల్వంచ పట్టణానికి చెందిన యువ మహిళా న్యాయవాది ముమ్మాడి పావనిని నియమిస్తూ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, జిల్లా జడ్జి పాటిల్ వసంత్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియమకపు ఉత్తర్వులు అందుకున్న పావని మాట్లాడుతూ.. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలో భాగమైన డిఫెన్స్ లీగల్ ఎయిడ్ సిస్టమ్ ద్వారా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నియామకం పొందినందుకు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద నిందితులకు న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ భాధ్యతలు అప్పగించిన జిల్లా జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ భద్రాద్రి కొత్తగూడెం ఛైర్మన్ పాటిల్ వసంత్ కు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం. రాజేందర్ కు పావని కృతజ్ఞతలు తెలిపారు. పావని నియామకం పట్ల కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ, కోశాధికారి కనకం చిన్ని కృష్ణ, ఇండియన్ లీగల్ ప్రోఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్. పి.ఏ) జిల్లా కమిటీ భాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.


# రక్తం దానం చేసిన ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా నాయకులు

### మనమిచ్చే రక్తం వేరొకరికి జీవితం- జిల్లా ఉపాధ్యక్షుడు తేజ.



. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. రక్త దాన దినోత్సవం సందర్భంగా చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి రక్తదానం శిబిరం లో పాల్గొని రక్తం దానం చేసిన ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ నాయకులు అభిషేక్ రాజు తదనంతరం మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్తులలో అన్ని దానాల కన్నా రక్త దానం చాలా గొప్పది మీరు చేసిన రక్త దానం ఇనొక్కరి జీవితం ,ఇప్పుడున్న పరిస్థితులలో కులం మతం చూడనిది రక్తం ఒక్కటే కాబట్టి విద్యార్థులు నాయకులు ప్రతి ఒక్కరు ఎలాంటి అపోహలు పెట్టు కాకుండా రక్త దానం చేయ్యాలని భారత విద్యార్థి ఫెడరేషన్ గా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజు ఉపాధ్యక్షుడు తేజ, అభిషేక్,రెహాన్ ,సిద్దు ,రవి ,ఫైజల్ ,మున్నా తదితర నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి : కలెక్టర్ రాజర్షి షా



సత్యమేవ జయతే – ఆదిలాబాద్

ఆదిలాబాద్ : ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, ఒకరికి రక్తదానం చేస్తే ప్రాణం కాపాడిన వారు అవుతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల ఆవరణలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రక్తదానం అనేది అన్ని దానాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగ పడుతుందని, రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవసరం అవుతుందో ఎవరికి తెలియదన్నారు. ప్రమాదాల బారిన పడిన సమయంలో, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని, స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఆపదలో ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని, జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహించటం అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని ఆన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలోని బ్లడ్ బ్యాంక్ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని, అందుకు స్వచ్ఛంద సంస్థల కీలక పాత్ర ఎంతో ఉందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు రక్తదాన శిబిరాలు నిర్వహించడం వల్ల రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ కు గొప్ప పేరు తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా వచ్చిందని ఈ సందర్భంగా కలెక్టర్ కొనియాడారు. రక్తదానంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రక్తదాన దినోత్సవ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందించారు

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఆర్ ఎం ఓ సాయి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృష్ణ, అబ్దుల్ అజీజ్, పసుపుల రాజు, రామచంద్ర మహాత్మా, హేమావతి, సత్యం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్‌పై నీలినీడలు!

### 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్‌పై నీలినీడలు!

### - బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఫీజులు విడుదల చేయని సర్కారు

### - సొంత పార్టీ ఎమ్మెల్యేలు లేఖలు రాసినా పట్టని వైనం

### - విద్యార్థుల ప్రవేశాలపై సందిగ్ధత

### - మూసివేయడమే తప్ప మరో మార్గం లేదంటున్న నిర్వాహకులు

### - ఆందోళనలో తల్లిదండ్రులు



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఒకరిద్దరు కాదు.. 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద సర్కారు చెల్లించాల్సిన ఫీజులు విడుదల చేయకపోడమే అందుకు కారణమని తెలుస్తున్నది. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, బకాయిలు రిలీజ్ చేసి చదువులకు అండగా నిలువాలని సొంత పార్టీ ఎమ్మెల్యేలే ప్రభుత్వానికి లేఖలు రాస్తున్నా కనికరం చూపడం లేదు. దీంతో ప్రవేశాలపై సందిగ్ధత నెలకొనగా.. బకాయిలు విడుదల చేయకపోతే మూసివేయడం తప్ప మరోమార్గం లేదని పాఠశాలల యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి. దీంతో సంబంధిత వర్గాల తల్లిదండ్రుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

లి మల్లేష్ గౌడ్, సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులూ విద్యాహక్కు చట్టంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో బెస్ట్ అవైలబుల్ స్కీంను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎంపిక చేసిన 210 ప్రైవేట్ పాఠశాలల్లో 25 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పథకం కింద అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు, బోధన, వసతికి సంబంధించిన డబ్బులను ప్రభుత్వాలు చెల్లిస్తుండగా, ఏటా షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థులకు ఒకటి, 5వ తరగతిలో.. గిరిజన విద్యార్థులకు సంబంధించి 1, 5, 8వ తరగతుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం పొందే విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలు సామర్థ్య పరీక్షను నిర్వహించి ఎంపిక చేసి.. గుర్తించిన ప్రైవేట్ పాఠశాలలకు కేటాయింపులు చేస్తారు. ఎంపికైన ప్రాథమిక తరగతి విద్యార్థికి ఏడాదికి 28వేలు, ప్రాథమికోన్నత తరగతుల విద్యార్థులకు (వసతితో కలిపి) 42 వేలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. వీటి ద్వారా సదరు పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు ఒక్క పైసా విడుదల చేయలేదు.

2024–25 విద్యాసంవత్సరానికి సంబంధించి రూ.వంద కోట్లకుపైగా రావాలని నిర్వాహకులు చెబుతున్నారు. ఎస్టీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని కోరుతూ విప్ ప్రస్తుత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వయంగా ఉప ముఖ్యమంత్రి భట్టికి తాజాగా లేఖ రాశారు. వెంటనే నిధులు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆ లేఖలో కోరారు. అయినా ప్రభుత్వం మాత్రం కనికరం చూపడం లేదు.

కనీసం ఇస్తామన్న అస్యూరెన్స్ కూడా ఇవ్వడం లేదు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద తమ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి, వసతి, భోజనం, విద్యను పొందుతున్న ప్రభుత్వాలు, తమకు నిధులను కేటాయించకుండా.. ఇబ్బందులు పెడుతున్న తీరుపై సదరు పాఠశాలల యజమానులనుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. అంతేకాదు, ఈనెల 12 నుంచి విద్యాసంవత్సరం ఆరంభమైంది. కొత్త అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బిల్లులు రాకపోతే నడిపే పరిస్థితి లేదని యాజమాన్యాలు చెబుతున్న తరుణంలో తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది.

– బెస్ట్ అవైలబుల్ హాస్టళ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

బెస్ట్ అవైలబుల్ సూళ్లకు చెందిన హాస్టళ్లలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ బెస్ట్ అవైలబుల్ పేరెంట్స్ కమిటీ కరీంనగర్ జిల్లా శాఖ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర కన్వీనర్ సముద్రాల అజయ్‌తో కలిసి కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మంది విద్యార్థులకు 200కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని, ప్రతి క్వార్టర్ వైజ్‌గా విడుదల చేయాల్సిన నిధులు రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో, ఆయా పాఠశాలల యాజమాన్యాలు ఈ పథకాన్ని కొనసాగించేందుకు ఆసక్తి ప్రదర్శించడం లేదని, దీంతో నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రీన్‌ఛానల్ ద్వారా పెండింగ్‌లో ఉన్న హాస్టల్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు విడుదల చేయాలని కోరారు.

– విక్రమ్ బత్తుల, అంబేద్కర్ సేన, తెలంగాణ రాష్ట్ర కో – కాన్వినర్ మరియు సోషల్ మీడియా ఇంచార్జ్

– ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి

మూడేళ్లుగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పాఠశాలల నిధులు విడుదల కాకపోవడంతో పాఠశాల నిర్వాహకులుగా మేం ఆందోళనకు గురవుతున్నాం. హాస్టల్ విద్యార్థుల కోసం చేసిన అప్పులకు వడ్డీ కట్టలేక బిల్డింగ్ అద్దెలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నది. ఉపాధ్యాయుల జీతాలు ఇవ్వలేక ఇబ్బందులు పడుతున్నాం. ఈ నెల 12వ తేదీ పాఠశాలలు ప్రారంభమయ్యాయి. వెంటనే బెస్ట్ అవైలబుల్ పాఠశాలల నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం. ఆ లోగా బకాయిలు విడుదల చేయలేని పరిస్థితుల్లో తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ బాధ్యత ప్రభుత్వం తీసుకొని పాఠశాలలు నడపాలని కోరుతున్నాం.

%–% రాపోలు విష్ణువర్ధన్ రావు, ట్రస్మా రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ, బీఏఎస్ స్కూల్ యజమాని

– ఇస్తారా.. ఇవ్వరా..? తేల్చిచెప్పాలి

మాకు స్కీంలు కావాలని అడుగడం లేదు. మాకు రావాల్సిన బకాయిలనే అడుగుతున్నాం. రేపు, మాపు వస్తాయి అనుకుంటూ ఇన్నాళ్లుగా అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి నడుపుకుంటూ వస్తున్నాం. ఎక్కడ ఇబ్బంది జరిగినా అది పేద పిల్లల చదువులకు ఆంటంకం కలుగుతుందన్న ఉద్దేశంతో కష్టాలు ఎదురైనా నడిపాం. కానీ, రోజురోజుకూ ఇది తలకు మించిన భారం అవుతున్నది. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా ఒక్క మాట స్పష్టంగా చెప్పాలి. బకాయిలు ఇస్తారా.. ఇవ్వరా..? ఇస్తే ఎప్పుడిస్తారో ముందుగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే నిలిపివేయడం తప్ప మాకు మారో మార్గం కనిపించడం లేదు. ఇది ప్రభుత్వాన్ని బెదిరించడానికి చెప్పడం లేదు. మా ఆర్థిక పరిస్థితులు సహకరించక ముందుకెళ్లలేక చెబుతున్నాం. ప్రభుత్వం అన్ని కోణాల్లో ఆలోచించి బకాయిలు విడుదల చేసి తమకు, విద్యార్థులకు అండగా నిలువాలని కోరుతున్నాం.

%–% యాదగిరి శేఖర్‌రావు, ట్రస్మాగౌరవాధ్యక్షుడు, బీఏఎస్ పాఠశాలల రాష్ట్ర కార్యదర్శి

## అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.. ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ కార్యకర్తలు



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇటీవల అమెరికాలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొని తిరిగి శనివారం స్వదేశానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పోలీసు హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ గార్లకు ధర్మపురి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రత గాలికి!



- వ్యాపార, వాణిజ్య భవనాలు,ప్రైవేట్ దవాఖానల్లో డొల్లతనం
- ఫైర్ సేఫ్టీపై తీవ్ర నిర్లక్ష్యం
- ఉమ్మడి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు
- ఇష్టారీతిన ఎడాపెడా అనుమతులు మంజూరు
- ప్రజల భద్రతను పట్టించుకోని సంబంధిత శాఖలు
- ప్రమాదం జరిగితే ప్రాణనష్టం నివారించే చర్యలు కరువు
- అగ్నిమాపక శాఖకు సవాల్‌గా మారిన 'పాత భవనాలు'

సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : మ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలు అందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా వ్యాపార, వాణిజ్య సముదాయాలతోపాటు ప్రైవేట్ దవాఖానల్లో ఏదైనా ప్రమాదం జరిగితే ఎంతవరకు సురక్షితంగా బయటపడే అవకాశాలు ఉన్నాయనే దానిపై అనుమానాలు కలుగుతున్నాయి. ఇరుకు గదులు, రోడ్డుపైనే పార్కింగ్, కనీసం ఓ చిన్న వాహనం కూడా లోపలకు వెళ్లలేని విధంగా పెద్దపెద్ద భవనాలను నిర్మించడంతో అగ్నిప్రమాదాలు సంభవిస్తే నివారణ చర్యలు చేపట్టలేని పరిస్థితి. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ఫైర్ సేఫ్టీలేని వ్యాపార సముదాయాలను గుర్తించి చర్యలుచేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

– సేకరణ : విక్రమ్ బత్తుల (సత్యమేవ జయతే తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్)

ఇటీవల కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ షాపింగ్ మాల్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని కీలలను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది సుమారు 40గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. దట్టమైన పొగతో చుట్టు పక్కల ప్రాంతాలవాసులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు ఏవీ లేకపోవడంతో ఈ ప్రమాదంలో మంటలను అదుపు చేయడం కష్టతరమైంది. ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ఫర్నిచర్ దుకాణంలోనూ భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి ఘటన జరగడంతో ప్రాణ నష్టం వాటిల్లలేదు. ఆస్తి నష్టం జరిగింది. సువిశాలమైన ప్రాంతంలో నిర్మాణం ఉన్నప్పటికీ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలపై అనుమానాలు కలుగుతున్నాయి. ఇలాంటి ఘటనలు మధ్యాహ్నం జరిగి ఉంటే షాపింగ్ కోసం వచ్చిన వారు బయట పడడం కష్టతరమైన పనిగా చాలా మంది భావిస్తున్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏటా ఉమ్మడి జిల్లాలో చిన్నా చితక అగ్ని ప్రమాదాలు అనేకం వెలుగు చూస్తున్నాయి. కనీస నిబంధనలను వ్యాపారులు పాటించడం లేదు. తద్వారా సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. అదృష్టవశాత్తు ఇప్పటి వరకు భారీ ఎత్తున ప్రాణ నష్టం వాటిల్లకపోయినప్పటికీ హైదరాబాద్‌లో ఈ మధ్యే వెలుగు చూసిన గుల్జార్ హౌస్ ఘటనతోనైనా అగ్నిమాపక శాఖతో పాటుగా మిగిలిన శాఖలు తక్షణం కళ్లు తెరిచి ప్రజల రక్షణ కోసం నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

– దవాఖానల్లో తనిఖీలు చేస్తున్నాం..

పోలీస్ కమిషనర్ ఆదేశాలతో ప్రస్తుతం ప్రైవేటు దవాఖానల్లో ప్రత్యేక బృందాల తనిఖీ కొనసాగుతున్నది. భవనం ఎత్తును అనుసరించి, నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా నిబంధనల మేరకు ఫైర్ సేఫ్టీ ఉందా? లేదా ? అనే కోణంలో పరిశీలిస్తున్నం. కొన్నింటికి ప్రమాణాలు ఉన్నట్లుగా భావిస్తున్నాం. లేని వాటిని గుర్తించి నోటీసులు జారీ చేస్తాం. డీఎంహెచ్‌వో ఇచ్చిన జాబితా ప్రకారం ఆయా దవాఖానలను తనిఖీ చేస్తున్నం. ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చూసేందుకు అప్రమత్తమయ్యాం. 15 మీటర్లు ఎత్తు ఉన్న బిల్డింగ్‌కు తప్పనిసరిగా ఎన్‌వోసీని అగ్నిమాపక శాఖ నుంచి తీసుకోవాల్సి ఉంటుంది.

– సగం దవాఖానలకు ఫైర్ సేఫ్టీ కరువు..

నిజామాబాద్‌లో దాదాపు 400, కామారెడ్డి జిల్లాలో సుమారు 200 వరకు దవాఖానలు ఉన్నాయి. 10 నుంచి 100 పడకల సామర్థ్యం కలిగిన వైద్యశాలలు వెలిశాయి. కొన్ని కార్పొరేట్, ప్రైవేటు దవాఖానలు తప్ప చాలా వరకు నిబంధనలకు నీళ్లొదిలాయి. గల్లీల్లో దవాఖానలను ఎడాపెడా ఏర్పాటు చేశారు. భవన నిర్మాణం, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, ఇతర అనుమతుల కోసం నగర పాలక సంస్థ, అగ్నిమాపక, వైద్యారోగ్య, పోలీస్ శాఖ నుంచి యాజమాన్యాలు అనుమతులు తీసుకోవాలి. ఆయా శాఖల్లోని కొందరు అధికారులు.. ఆయా దవాఖానలోని లొసుగులే అస్త్రంగా తీసుకుని వసూళ్లకు తెగబడుతున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ సమయంలో పక్కాగా తనిఖీలు చేసి అనుమతివ్వాలి. తొలుత 90 రోజులకు తాత్కాలికంగా పర్మిషన్ ఇవ్వాలి. నిబంధనల ప్రకారం నడుస్తున్నాయని భావిస్తే అయిదేండ్లకు పొడిగించాలి. కానీ ముడుపుల యావలో ఇవేమీ పట్టించుకోవడం లేదు. అగ్నిప్రమాద నివారణ చర్యలు అంతంతమాత్రమే. ఉమ్మడి జిల్లాలో వ్యాపార, వాణిజ్య భవనాలతోపాటు ప్రైవేటు దవాఖానలు సగానికి ఎక్కువ ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదంటే అనుమతుల జారీ ప్రక్రియ ఎంత లోపభూయిష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నామమాత్రంగా భద్రతా ప్రమాణాలు పాటిస్తుండడంతో ప్రమాదాలు జరిగితే అందులో పని చేసే కార్మికులు, ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోయే ప్రమాదం పొంచి ఉన్నది.

– రోగుల భద్రత పట్టని ప్రైవేట్ దవాఖానలు

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్‌వాడిలో ద్విచక్ర వాహనంపై తిరగడం ఒక సాహసం. అలాంటిది అనుకోని ఘటన ఏదైనా జరిగితే అగ్నిమాపక వాహనం చక్కర్లు కొట్టడం కష్టతరమైన పని. ఇరుకైన భవనాల్లో కార్పొరేట్, మల్టీ స్పెషాలిటీ పేరుతో అనేక దవాఖానలు వెలిశాయి. వీటిల్లో సరైన భద్రతా ప్రమాణాలు లేవు. అయినప్పటికీ వీటికి అనుమతులు మంజూరు కావడం వెనుక మతలబు ఏమిటనే దానిపై అనుమానాలు కలుగుతున్నాయి. ఫైర్ సేఫ్టీ అధికారులు సునిశితంగా పరిశీలించి ఎన్‌వోసీ ఇవ్వాల్సి ఉంటుంది. ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీ లేకుండానే మున్సిపల్ కార్పొరేషన్, వైద్యారోగ్య శాఖల నుంచి ఎడాపెడా అనుమతులు జారీ అవుతున్నాయి. తద్వారా అనేక దవాఖానల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు గాలికి వదిలేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు భద్రత లేని భవనాల్లో కార్యకలాపాలకు యథేచ్ఛగా అనుమతులు ఇవ్వడం గమనార్హం.

ఇటీవల ఖలీల్‌వాడిలోని ఓ దవాఖానలో లిఫ్ట్ మొరాయిస్తే మెట్ల మార్గంలో రోగులను తరలించడం కష్టతరమైంది. కనీసం నడవడానికి కూడా మెట్లు సరిగా లేకపోవడంతో రోగులు, బంధువులు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. అదే దవాఖానలో ఏదైనా ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారనే ప్రశ్నకు సంబంధిత శాఖల వద్ద జవాబు లేకుండా పోయింది. ఓవైపు నగరపాలక సంస్థ అధికారులు, మరోవైపు అగ్నిమాపక శాఖ, వైద్యారోగ్య శాఖ, పోలీస్ శాఖలకు చెందిన అధికారులంతా ప్రజల రక్షణకు ఆయా దవాఖానల యాజమాన్యాలతో రాజీ పడుతుండడమే ఈ దురవస్థకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇష్టారాజ్యంగా అనుమతులు జారీ కావడంతో దవాఖానలను ఏర్పాటు చేసి యాజమాన్యాలు రూ.లక్షల్లో ప్రజల నుంచి దోచుకుంటున్నారు. తీరా ఏదైనా ఘటన జరిగితే చేతులు ఎత్తేసి ఆయా శాఖలను మేనేజ్ చేసుకుంటూ తమకేమీ సంబంధం లేదన్నట్లుగా దులుపేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## భద్రకాళి చెరువు పూడికతీతలో అధికార పార్టీ నేతల కమిషన్ల కొట్లాట

- చెరువు పూడికతీత పనుల్లో తీవ్ర జాప్యం
- జూన్ 15 నాటికి పనులు పూర్తి చేస్తామన్న మంత్రుల మాటలు నీటి మూటలు
- మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్
- చెరువు కూడిక తీత పనుల పరిశీలన




సత్యమేవ జయతే – వరంగల్ వరంగల్ : చారిత్రక భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో అధికార పార్టీ నేతల కమిషన్ల కొట్లాటలతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ ఆరోపించారు. శనివారం ఆయన భద్రకాళి చెరువు పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 15వ తేదీ నాటికి భద్రకాళి చెరువు పూడికతీత పనులను పూర్తి చేస్తామన్న మంత్రుల హామీలు నీటి మూటలుగా మారాయని అన్నారు. ఈ ఏడాది వర్షాకాలం వచ్చేసిన నేపథ్యంలో ఇప్పటివరకు పూడికతీత పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వ్యక్తికి పూడికతీత పనులు అప్పగించి వాటాలు పంచుకున్నారని ఆయన విమర్శించారు. చెరువు సుందరీకరణ పేరుతో కుదించారని అన్నారు.

గతంలో నగర ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించిన భద్రకాళి చెరువును సుందరీకరించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. భద్రకాళి చెరువుపై ఆధారపడి సుమారు 200 మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నాయని అన్నారు. పూడికతీత పేరుతో చెరువులోనే నీటిని బయటికి వదిలి ఇప్పటివరకు నీటిని నింపకపోవడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే భద్రకాళి చెరువు పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు మరుపల్లి రవి, బోయినపల్లి రంజిత్ రావు, టిఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్, మోడం ప్రవీణ్, బాబురావు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుద్ర పురుగు కనువిందు



సత్యమేవ జయతే – మహాబుబానగర్ మహాబుబానగర్ : రైతు మిత్రులుగా భావించే ఆరుద్ర పురుగులు ఈ ఏడాది ముందుగానే కనిపించాయి. ఆరుద్ర పురుగులు తొలకరి వానలు కురియగానే నేలపై కనువిందు చేస్తాయి. ఎరుపు రంగులో ఉండే ఈ పురుగు బీడు వారిన పొలంలో తొలకరి వర్షాలు కురువగానే మట్టిలోంచి వస్తాయి. వర్షాకాలంలో కనిపించే ఈ ఎర్రని పురుగు ఎంతో ప్రాముఖ్యమైనది. ఈ పురుగు కనిపించింది అంటే రైతులు ఆనంద పడిపోతారు. ఎందుకంటే ఆ ఏడాదంతా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని నమ్ముతారు. చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతూ పంటలు సమృద్ధిగా పండుతాయి అని అలాగే దిగుబడులు కూడా బాగా వస్తాయని చెబుతుంటారు.

భూమికి సింధూరం బొట్టు లాగ ఎర్రగా ఉండే ఈ పురుగును ఆరుద్ర పురుగు అంటారు. ప్రస్తుతం ఈ పురుగులు మృగశిర కార్తెలో కనిపించాయి. ఆరుద్ర కార్తె అంటేనే మొదట గుర్తుకు వచ్చేది ఈ ఆరుద్ర పురుగులే. ఈ ఆరుద్ర పురుగులను మనం ముట్టుకోగానే అక్కడే ఆగిపోతాయి. కాసేపటి తర్వాత ముందుకు సాగుతాయి. ఈ పురుగులతో అప్పట్లో పిల్లలు ఆడుకునే వారు ప్రస్తుతం వీటి గురించి చెప్పేవారు కూడా కరువయ్యారు. ఈ పురుగులు తొలకరి వర్షాలకు నేలను చదువు చేయగా నేలలో ఉన్న చీడ పురుగుల లార్వాలను తిని పంటలు విత్తక ముందే రైతులకు మేలు చేస్తాయని రైతులు తెలుపుతున్నారు.

## ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.. బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ



సత్యమేవ జయతే – బోధన్ బోధన్ : ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటి అమలుకు కృషి చేయాలని బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ కోరారు. శనివారం బోధన్ పట్టణ పోలీసు ఆధ్వర్యంలో పలు ప్రధాన వీధుల గుండా సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రధాన క్రీడల వద్ద సీఐ మాట్లాడారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ రోడ్డు నిబంధనలు, నియమాలు పాటించాలని అన్నారు.

ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ముఖ్యంగా మైనర్లకు ద్విచక్ర వాహనాలు అప్పగించవద్దని, తమ తనిఖీల్లో మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని, ఇందులో సదరు మైనర్ తో పాటు వాహన యజమాని పై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని కోరారు.

పట్టణంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు కొనసాగితే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ప్రజారక్షణ కోసం పోలీసులు నిర్వహిస్తున్న విధులకు ప్రజలు సహకరించాలని సిఐ వెంకటనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ తో పాటు, ఎస్సైలు, సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజీపడితే ఇరువర్గాలు గెలిచినట్టే : జడ్జి కీర్తిచంద్రిక రెడ్డి



సత్యమేవ జయతే – ఎల్లందు

ఎల్లందు : కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజీపడదగిన, మనోవర్తి , గృహ హింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు కేసుల్లో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీ కుదుర్చుకున్నట్లైతే ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుందని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రిక రెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజీపడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీపడితే ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చున్నారు. కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి చేతుల మీదుగా కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేశారు. విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, పప్పుల గోపీనాథ్, దంతాల ఆనంద్, ఎస్.వెంకటేశ్వర్లు, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి చేతుల మీదుగా కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేశారు. విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, పప్పుల గోపీనాథ్, దంతాల ఆనంద్, ఎస్.వెంకటేశ్వర్లు, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల దృష్టి మరల్చేందుకే కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు : మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



సత్యమేవ జయతే – ఎల్లందు ఎల్లందు : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ అగ్ర నాయకత్వానికి నోటీసుల పేరుతో కుయుక్తులు పన్నుతుందని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియా నాయక్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్‌ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఆమె గుర్తు చేశారు. ఫార్ములా–ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరగకున్నా, అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్‌ను విచారించడం చట్ట వ్యతిరేకమన్నారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ..హైదరాబాద్‌లో ఫార్ములా–ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి పేరు, ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఆయన పేర్కొన్నారు.

సత్యమేవ జయతే
ఆదివారం15 జూన్ 2025

# కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే మార్గం..

సత్యమేవ జయతే - మహబూబాబాద్ మహబూబాబాద్: కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా కోర్టు జడ్జి మహమ్మద్ రఫీ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్అదాలత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలు




క్షనికావేశంలో గొడవలు, ఘర్షణలకు దిగి తమ అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోకూడదని సూచించారు. చిన్న విషయాలకే పోలీస్ స్టేషన్లకు వెళ్లి కేసులు పెట్టి ఇబ్బందులకు గురికావద్దని పేర్కొన్నారు. భార్యాభర్తల కేసులు, కుటుంబ తగాదాలు, భూములకు సంబంధించిన విషయాలను రాజీమార్గంలో పరిష్కరించుకునే చక్కని అవకాశం ఉందని, దీనిని కక్షీదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపుల్ సీనియర్ స్వాతి, మురారి, కృష్ణతేజ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి : వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు

సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : తెలంగాణ %-% చత్తీస్‌గఢ్ మధ్యలో ఉన్న కర్రెగుట్టల అటవీ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొని కేంద్ర బలగాలతో మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి కేంద్రం శాంతి చర్చలకు పిలుపునియ్యాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు.
శనివారం ఎంసీపీఐ ఓంకార్ భవన్‌లో వామపక్ష, ప్రజా సంఘాల ప్రతినిధులతో సదస్సును నిర్వహించారు. అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారపోయడానికే మోదీ ప్రభుత్వం నరమేధానికి పాల్పడుతుందని అన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులను, ఆదివాసులను కేంద్రం టార్గెట్ చేస్తుందని అన్నారు. ఇప్పటికే వందల ప్రాణాలు గాల్లోకలిపేశారని, ఇలానే





కొనసాగితే తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ అభయారణ్యంలో రక్తాన్ని ఏరులై పారిస్తారని అన్నారు. ఇప్పటికైనా కేంద్రం కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టులను శాంతి చర్చలకు ఆహ్వానించాలని అన్నారు. సదస్సు అనంతరం ఆపరేషన్ కగార్‌కి వ్యతిరేకంగా వరంగల్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎంసీపీఐ, ప్రజా సంఘాల ప్రతినిధులు, నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ రామారావు మృతదేహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ నివాళి



సత్యమేవ జయతే - దేవరకొండ దేవరకొండ : దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ అడ్వకేట్ వీవీ రామారావు శనివారం ఉదయం హార్ట్ ఎటాక్‌తో హైదరాబాద్‌లోని వారి నివాసంలో మృతిచెందారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## తిమ్మాపూర్ జాతీయ రహదారిపై మామిడిపండ్ల లారీ బోల్తా.. అందినకాడికి తీసుకెళ్లిన ప్రజలు



సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున షాద్‌నగర్ వైపు నుంచి మామిడిపండ్ల లోడ్‌తో వస్తున్న లారీ తిమ్మాపూర్ వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులోని మామిడిపండ్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి.
కాగా, లారీ బోల్తాపడిన విషయం తెలుసుకున్న ప్రజలు ఘటనా స్థలానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. రోడ్డుపై పడిన మామిడిపండ్లను ఏరుకుని సంచుల్లో, బుట్టల్లో నింపుకుని తీసుకెళు _న్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంట్లో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..

సత్యమేవ జయతే - యాదగిరిగుట్ట యాదగిరిగుట్ట : ఆలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నివాసంలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి ఉరివేసుకుని మృతిచెందారు. గంధమల్ల రవి అనే వ్యక్తి యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే అయిలయ్య ఇంట్లోని పెంట్ హౌస్‌లో ఉంటున్నారు. తాను ఉంటున్న గదిలోనే రవి ఉరి వేసుకుని బలవన్మరణం చెందారు. అయితే ఇటీవల రవిని ఎమ్మెల్యే మందలించినట్లు సమాచారం. రెండు రోజులుగా మృతుడి సొంత గ్రామమైన సైదాపురంలోనే ఉన్న అతను.. ఎమ్మెల్యే ఇంట్లోనే ఉరి వేసుకుని మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఒకవేళ ఆత్మహత్యకు పాల్పడాలంటే సైదాపురంలోని ఇంట్లో ఉరివేసుకుని ఉండ వచ్చునని గ్రామస్తులు అంటున్నారు. భార్యతో కలిసి గత కొన్నేళ్లుగా ఎమ్మెల్యే ఇంట్లో పని చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, రాత్రికి రాత్రి రవి మృత దేహాన్ని భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని అయిలయ్య సందర్శించారు.
- నిస్పక్షపాతంగా విచారణ చేపట్టాలి.. బీఆర్ఎస్ డిమాండ్
స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంట్లో గంధమల్ల రవి పలు కారణాలతో మృతి చెందిన ఘటనపై పలు అనుమానాలు వ్యక్తవుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. ఆయన ఎందుకు ఉరివేసుకోవాల్సి వచ్చిందో అర్థం కావడం లేదు. రాత్రికి రాత్రే మృత దేహాన్ని భువనగిరికి



ఎందుకు తరలించారని ప్రశ్నించారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సీబీసీఐడీ అధికారులతో విచారణ చేపట్టాలని ఆయన కోరారు.

# చెరువులను కొల్లగొడుతున్న అక్రమార్కులు.. ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



సత్యమేవ జయతే - యాదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని చెరువు అక్రమార్కులకు అడ్డగా మారింది. అక్రమార్కులు అడ్డగోలు తవ్వకాలు చేపడుతూ మట్టిని లూటీ చేస్తున్నారు. చెరువులోని మట్టిని తవ్వడానికి ఇరిగేషన్, పంచాయతీ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే అనుమతులు లేకుండా యథేచ్ఛగా చెరువుల్లోని మట్టిని జేసీబీలు, ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. చెరువులోని మట్టిని రైతుల పొల్లాల్లో పోసుకుంటే అడ్డుపడే అధికారులు 1000 ట్రిప్పుల చెరువు మట్టి ఇటుకబట్టీల కోసం తరలిస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డగూడూరు చెరువు నుంచి కొండంపేట గ్రామంలోని ఇటుక బట్టి నిర్వహించే వ్యాపారికి చెరువు మట్టిని తరలిస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటుకబట్టీలకు చెరువు మట్టిని తరలించకుండా చరయలు తీసుకోవాలని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- పొంచి ఉన్న ప్రమాదం %ొ.
%చెరువులో అడ్డగోలుగా తవ్వకాలు చేపడుతుండటంతో లోతైన గుంతలు ఏర్పడుతున్నాయి. వర్షం పడినప్పుడు వరద నీరు నిలుస్తుండటంతో ఎక్కడ ఏ గుంత ఉందో అర్థం కావడం లేదు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, పశువుల కాపర్లకు, మత్స్యకారులకు ప్రమాదం పొంచి ఉంది.

# పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ దగ్గర ఉన్న నాలా క్లియరెన్స్ ఎప్పుడు?



సత్యమేవ జయతే - రంగారెడ్డి
రంగారెడ్డి : బడంగ్‌పేట పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ దగ్గర ఉన్న నాలా సమస్య పరిష్కారం ఇప్పట్లో అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని విభాగాల అధికారులు పలుమార్లు పరిశీలించారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు హైడ్రా అధికారులు కూడా ఈ సమస్యను పరిశీలించారు. అయినా కూడా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు.
వర్షాకాలంలో పై నుంచి వచ్చే వరద ఈ నాలా ద్వారానే వెళ్లాల్సి ఉంటుంది. అయితే ఎగువ ప్రాంతంలో వెంచర్లు వేసిన సమయంలో చాలామంది ఎక్కడికక్కడ నాలాను కుదించివేశారు. నాలా కింద భూములు ఉన్న యజమానులు తమ భూముల్లో మట్టి పోసుకోవడంతో నాలా నీళ్లు పోవడానికి దారి లేకుండా పోయింది. దీంతో వరదనీరంతా రోడ్లపైకి వచ్చే అవకాశం లేకపోలేదు. ఈ సమస్య కారణంగానే గతంలో భారీ వర్షం కురిసినప్పుడు వాహనాల రాకపోకలు నిలిచిపోయిన సంఘటనలు ఉన్నాయి. గత రెండు మూడేండ్ల నుంచి ఈ సమస్యను అధికారులు దాటవేస్తూ రావడంతో చిన్న వర్షానికే వరద నీరు రోడ్లపైకి వస్తున్నారు. దీనిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు.
- వరద నీటితోపాటు డ్రైనేజీ కలిపారు:
పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ దగ్గర ఉన్న నాలాలో వరద నీటితోపాటు మురుగు నీరు పోవడానికి అక్కడే కనెక్షన్ కలిపేశారు. దీంతో మురుగునీరు బయటకు పోలేక మురికి కోపంగా మారింది. వరద నీరు, మురుగునీరు అంత ఒకే చోట చేరడంతో కుంటను తలపిస్తుంది. వర్షాకాలం కావడంతో ఈ సమస్య జటిలంగా మారే ప్రమాదం ఉంది. మురుగునీరు వరద నీరు అంత రోడ్లపైకి వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- మురికి కూపంగా..
పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ దగ్గర మురికి కోపంగా మారింది. మురుగు నీరు ఎటు పోలేక అక్కడే ఆగడంతో సమస్య జటిలంగా మారింది. బయటనుంచి వచ్చిన వాళ్లు జంతు కళేబరాలను సైతం అక్కడే వేయడంతో దుర్గంధ వాసన వెదజల్లుతోంది. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించి ప్రమాదం ఉందని తెలిసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తుంది. మురికిగుంటలో దోమలు, పందులకు నిలయంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రకరకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని పరిసర ప్రాంతాల కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల కాలనీవాసులు బడంగ్‌పేట కమిషనర్ సరస్వతికి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. అధికారులు చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించకపోతే వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.
- నాలా సమస్యపై ఇరిగేషన్ అధికారుల తో మాట్లాడుతా :
ఇందిరా దేవి బాలాపూర్ తహసీల్దార్
బడంగ్‌పేట ప్రధాన రహదారిపై ఉన్న నాలా సమస్యను తప్పనిసరిగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఇరిగేషన్ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకుపోవాల్సి ఉంది. ఇరిగేషన్ అధికారులు నాలా ఎక్కడి నుంచి ఉందనేది వాళ్లు రిపోర్ట్ చేయవలసి ఉంది. నాలా సమస్యను పరిష్కరించకపోతే వర్షాకాలంలో ఇబ్బంది అవుతుంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై విసిగెత్తిన ప్రజలు.. హామీల అమలు మరచిన రేవంత్: ఎమ్మెల్యే మాణిక్‌రావ్




సత్యమేవ జయతే - జహీరాబాద్ జహీరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావ్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని విమర్శించారు. జహీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతారన్నారు. మైనార్టీలకు మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడంతో వారిపై హస్తం పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైందని విమర్శించారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.
జహీరాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు యాకూబ్ ఆధ్వర్యంలో షేక్ ఇస్మాయిల్ మిత్రబృందం కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఇబ్రహీం, మొహమ్మద్ అలి, ఆల్లిపూర్ నాయకులు శంకర్ పటేల్, దీపక్, మోహన్, ప్రవీణ్ మెస్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి...




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ లోని ఇంద్రనగర్ కాలనీ కి చెందిన మల్లమ్మ కుమారుడు దుర్గ ప్రసాద్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన దుర్గాప్రసాద్ కు చికిత్స నిమిత్తం మానవత దృక్పథం తో 7,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్. అర్ధ సుధాకర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు..

సత్యమేవ జయతే



# డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేస్తా : కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



సత్యమేవ జయతే - పటాన్ చెరు పటాన్ చెరు : వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఉన్న అంబేద్కర్ కాలనీలో పర్యటించి డ్రైనేజీ సమస్యను తెలుసుకున్నారు.

కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పలు చోట్ల నాలా జామ్ కావడం జరుగుతుందని ఈ సందర్భంగా కాలనీవాసులు తెలిపారు. నాలాలో చెత్త పెరిగిపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు జీహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి సమీక్ష చేస్తానన్నారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

భారీ వర్షాలు పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మురికి కాలువల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు.

# ప్రైవేటు స్కూళ్లలో దోపిడీ.. పాఠశాలల్లో జోరుగా పుస్తకాలు, యూనిఫామ్ విక్రయాలు




సత్యమేవ జయతే - జహీరాబాద్ జహీరాబాద్ : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల, కార్పొరేట్ యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమిస్తున్నాయి. స్కూల్‌లోనే పుస్తకాలు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు ఏకంగా స్కూళ్లల్లోనే స్టాల్స్ ఏర్పాటు చేశారు. బుక్స్ మాత్రమే కాదు.. యూనిఫాం, టై, బెల్టులు తమ వద్దనే కొనాలని అంటున్నారు. దీంతో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, టై, బెల్టుల అమ్మకాలతో పాఠశాలల దుకాణాలను మరిపిస్తున్నాయి. ప్రైవేటు బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు.. నర్సరీ మొదలుకొని పదో తరగతి వరకు స్టడీ మెటీరియల్, అదీ ఇదీ అంటూ వేలాది రూపాయల వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నిబంధనలను భేఖాతరు చేస్తున్నా సంబంధిత అధికారులు పాఠశాలల వైపు కన్నెత్తి చూడక పోవడం విమర్శలకు తావిస్తోంది.

- అధిక ఫీజులు.. వసతులు కరువు%॰

%నియోజవర్గంలోని ఆయా మండలాల్లో ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతులు కల్పించటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 30 నుంచి 50 వరకు విద్యార్థులను కూర్చొబెట్టి పాఠ్యాంశాలు బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్థమయ్యేదెలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరో వైపు కొన్ని పాఠశాలలో వేలాది మంది విద్యార్థులుంటే టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు పదుల సంఖ్యలో ఉండటంతో క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇక నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచే ప్రైవేటు పాఠశాలలు షాపులుగా మారాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. పాఠశాల ప్రారంభం నుంచి విద్యార్థుల స్టడీ మెటీరియల్ కొనాలనే ఉపాధ్యాయుల ఒత్తిడితో తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతన్నారు. ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాఠ్యాంశాలు మొదలుపెట్టాల్సిన ఉపాధ్యా యులు టై, బెల్టులు, యూనిఫాం, షూ, స్టడీ మెటీరియల్ తప్పనిసరని చెప్పటంతో విద్యార్థులు తల్లిదండ్రులపై ఆర్థికభారంతో సతమతమవుతున్నారు.

- అధిక ఫీజుల నియంత్రణపై అధికారుల పట్టింపేది ?

కూలీ, నాలీ పనులు చేసుకొని పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికంగా ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి సారించి నివారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రేవంత్ మాట్లాడినవి భగవద్గీత ప్రవచనాలా.. ఆయనపై కేసులు పెట్టరా.. వై.సతీశ్‌రెడ్డి ఆగ్రహం



త్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టడంపై బీఆర్ఎస్ నేత వై.సతీశ్ రెడ్డి మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ మీద కేసు పెట్టారని.. మరి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడినవి భగవద్గీత ప్రవచనాలా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టరా అని నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. గతంలో రేవంత్ రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను పోస్టు చేశారు.మనది సోమవారం మందిది మంగళవారం అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని వై.సతీశ్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని బూతులు మాట్లాడినా.. అనకూడని మాటలు అన్నా%॰% స్పందించని పోలీసులు.. అనుచిత వ్యాఖ్యల పేరుతో కేటీఆర్ పై మరో కేసు పెట్టారని అన్నారు. కేటీఆర్ అన్న దాంట్లో తప్పు ఏమున్నదని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలతో పోలిస్తే కేటీఆర్ మాట్లాడిన మాటలు చాలా చిన్నవని తెలిపారు. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా దారుణమైన బూతులు మాట్లాడారని.. అవన్నీ ఇప్పటికీ సోషల్ మీడియాలో, మీడియాలో కనిపిస్తూనే ఉన్నాయని అన్నారు. ఇప్పటికీ వేదికలపైన కేసీఆర్‌ను ఉద్దేశించి ఆయన ఎంత దిగజారి మాట్లాడుతున్నారో చూస్తూనే ఉన్నామన్నారు. వయసులో పెద్ద వ్యక్తి అన్న గౌరవం కూడా ఇవ్వకుండా నీచమైన భాషను వాడుతున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఒకవేళ కేసులు పెట్టాల్సి వస్తే కేసీఆర్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కొన్ని వందల కేసులు నమోదు చేయాలని తెలిపారు. కేటీఆర్‌పై , ఆయన కుమారుడిపై, కవితపై, హరీశ్‌రావుపై, చివరకు తన సొంత కేబినెట్‌లో ఉన్న మంత్రులపై గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు అన్నింటిపై కేసులు పెట్టుకుంటూ వెళితే కొన్ని వేల కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. కానీ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి కేటీఆర్‌పై కేసు పెట్టారని అన్నారు.

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై ఏదో ఒక కేసు పెట్టి జైల్లోకి పంపించాలనే ఆత్రుత రేవంత్ రెడ్డిలో కనిపిస్తుందని తెలిపారు. వారిని జైల్లో పెట్టేందుకే ఆయన ముఖ్యమంత్రి అయినట్టుగా కనిపిస్తోందని విమర్శించారు. అందుకే ఇష్టారాజ్యంగా కేసుల నమోదు చేస్తే పోతున్నారని అన్నారు. వారిని జైల్లో పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ లేదని.. తీవ్రమైన వ్యతిరేకత ఉందనే విషయం ఇప్పటికే రాష్ట్ర నాయకత్వంతో పాటు ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు కూడా తెలిసిపోయిందని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి.. వారిపై తప్పుడు ప్రచారం చేసి ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మరోసారి వారిని మోసం చేసి ఓట్లు వేయించుకోవాలనే ప్లాన్ లో కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్టుగా కనిపిస్తోందన్నారు. కానీ కాంగ్రెస్ చేస్తున్న తప్పులను, కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. ఎవరు మొదట నీచమైన మాటలు మాట్లాడారో.. అన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. ఈ అక్రమ కేసులకు, పిట్ట బెదిరింపులకు బీఆర్ఎస్ నాయకత్వం అసలే భయపడదని స్పష్టం చేశారు.

## మేడే ప్రమాదానికి ముందు ఎయిర్ ఇండియా పైలెట్ చివరి సందేశం



థ్రస్ట్ సాధించబడలేదు, పడిపోయింది, ఈ ప్రసార సమయంలో కమ్యూనికేషన్ లైన్చాలా బలహీనంగా ఉంది, మేడే %-% లండన్ కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన నిముషానికే ఎయిర్ ఇండియా పైలెట్ అహ్మదాబాద్ విమానాశ్రయం లోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటిసి)కి పంపిన చివరి సందేశం ఇదే. విమానాశ్రయం వర్గాలు ఈ విషయాన్నివెల్లడించాయి. గురువారం మధ్యాహ్నం 1.37 గంటలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన విమానం ఏఐ-171 కూలిపోయిన తర్వాత విమానంలో ఏదో భారీ తప్పిదమే జరిగిందని ఎయిర్ ఇండియా పైలెట్ ఏటిసికి పంపిన సందేశం సూచన ప్రాయంగా తెలిపినట్లయింది.

లండన్ లోని గాట్విక్ విమానాశ్రయానికి అహ్మదాబాద్ నుంచి బయలుదేరిన ఆ విమానంలో 242 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో 241 మంది చనిపోయారు. భారతీయ సంతతికి చెందిన బ్రిటీష్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేశ్ మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విమానం అహ్మదాబాద్ శివారులో బిజి మెడికల్ కాలేజీ హాస్టల్, క్యాంటీన్ పై కుప్పకూలడంతో అందులోని విద్యార్థులు, సామాన్యులతో సహా మొత్తం 270 మంది మరణించారు.

## గవర్నర్ అవార్డు అందుకున్నసెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కళాశాల



సత్యమేవ జయతే - కుత్బుల్లాపూర్‌కుత్బుల్లాపూర్ : దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఐదవసారి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గవర్నర్ పురస్కారం అందుకున్నారు. అటానమస్, %-% పారమార్క్, పేటెంట్లు, గుడ్ పబ్లికేషన్స్, బుక్స్ పబ్లికేషన్, లు, నాలుగు సార్లు 100% ప్లేస్‌మెంట్లతోపాటు మరెన్నో విజయాలను అందుకున్న సెయింట్ మార్టిన్స్‌కు ఈ అవార్డు దక్కడం పట్ల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

ఈ నెల 14న నగరంలో జరిగిన వేడుకల్లో సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం. లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చంద్రశేఖర్ యాదవ్, ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ పి. సంతోష్ కుమార్ పాత్రలు అవార్డుతోపాటు సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

## రహదారంతా గుంతల మయం.. మట్టి రోడ్డుగా మారిన తారు రోడ్డు




సత్యమేవ జయతే - గుమ్మడిదల గుమ్మడిదల : రహదారి పొడవునా గుంతలు పడి, కంకర తేలి అధ్వాన్నంగా మారింది. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం- జంగంపేట వెళ్లే దారిలో వేసిన తారురోడ్డు పూర్తిగా మట్టి రోడ్డుగా మారింది. ఈ దారిలో భారీ వాహనాలు, మట్టి టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండటంతో ఈ రోడ్డు మట్టి రోడ్డుగా మారడమే కాకుండా గుంతలు పడి, కంకర తేలి ప్రమాదకరంగా మారింది.

ఇటీవల రోడ్డు గుంతల మయం కావడంతో అన్నారంకు చెందిన ఒక యువకుడు బైక్‌పై వెళుతుండగా ప్రమాదవశాత్తు మట్టి టిప్పర్ ఢీ కొట్టడంతో ఆ యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. అంతేకాదు తరుచూ రోడ్డు మీదుగా ప్రయాణించే బైకర్లకు, కాలినడకన వేళ్లే బాటసారులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

గతంలో ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా ఆధునీకరించినప్పటికి ఈ రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో ఈ దారి మీదుగా ప్రయాణించాలంటే అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని వాహనాలు నడిపే దుస్థితి దాపురించింది. ఈ వానాకాలం సీజన్‌లో కురిసే వానలకు మరింత ఈ 'దారి'ద్ర్యంగా మారుతుందని ఇక్కడి గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధింత అధికారులు స్పందించి ఈ రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్‌లో మరింత పెరగనున్న ఓటర్లు.. తుది జాబితాపై ఎన్నికల అధికారుల కసరత్తు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ తుది ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ (ఎలక్షన్) మంగతాయారు గత రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో త్వరలో ఇక్కడ ఉప ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ త్వరలో ప్రకటించనున్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో ఈఆర్ఓ జాకియా సుల్తానా ఆధ్వర్యంలో ఏఆర్వో, ఖైరతాబాద్ తహసీల్దార్ నయీముద్దీన్ ఇతర ఏఈఆర్వోలు బూత్ స్థాయి ఎన్నికల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతివారం రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తూ పారదర్శక ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియ సుల్తానా ఆధ్వర్యంలో తుది ఓటరు జాబితా సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో బూత్ స్థాయిలో ఓటరు జాబితా ప్రక్షాళనపై అధికారులు దృష్టి సారించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుతో ఇప్పటికే ఇక్కడి నుంచి తరలి వెళ్లిన వారితో పాటు వివిధ కారణాలతో నియోజకవర్గాన్ని వదిలి వెళ్లిన వారి పేర్లు.. మృతి చెందిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి ఏడాది జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ 1 వ తేదికి 18 ఏండ్లు నిండిన వారి నుంచి ఆన్ లైన్, ఆఫ్ లైన్ లలో దరఖాస్తు లు స్వీకరిస్తూ నాలుగు సార్లు ఓటరు నమోదును చేపడుతున్న ఎన్నికల అధికారులు కొత్త ఓటర్ల పై దృష్టి పెడుతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ముమ్మరంగా చేపడుతున్నారు.

- జూబ్లీహిల్స్ లో 3,90,864 మంది ఓటర్లు..

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో 329 పోలింగ్ బూత్‌ల పరిధిలో 3,90,864 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 2,03,406 పురుషులు, 1,87,434 మంది మహిళలు, 24 మంది ఇతరులు ఉన్నారు. జూబ్లీహిల్స్‌లోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో పక్కా ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఓటరు నమోదు.. సవరణలు చేపట్టనుండటంతో జూబ్లీహిల్స్ ఓటర్లు మరింత పెరగనున్నారు.

సత్యమేవ జయతే


## రేగడి మైలారం బాలప్ప,

## పర్సాపూర్ దోబ్బిలి ఇశ్వప్ప పట్ట పొలంలో అక్రమంగా దౌర్జన్యంగా రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై చట్టపరం అయినా చర్యలు తీసుకోవాలి.అగ్రకుల పెత్తం దరులకు వత్తాసు పలుకుతున్న తాండూర్ డి ఎస్ పి ని సస్పెండ్ చేయాలి.




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..శనివారందళిత ప్రజాసంఘాల డిమాండ్ కేవీపీస్,సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ సి ఎస్ టీ, బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం,అంబేద్కర్ సంఘం,దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణం లొ మార్కెట్ యార్డ్ లొ సీఐటీయూ జిల్లాఉపాధ్యక్షులు బుస్సా చంద్రయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం వెంకటయ్య,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం కొత్తూరు చంద్రయ్య,కొడంగల్ అంబేద్కర్ సంఘంయు.రమేష్ బాబు, మెంబెర్ దస్తప్ప మాట్లాడుతూ మాట్లాడుతూలి

బెల్కటూర్ గ్రామ నిందితులని అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ,దళితుల పక్షాన నిలబడి పోరాడుతున్న దళిత ప్రజాసంఘాల నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చాలా సిగ్గు సేటు అని,వెంటనే అక్రమ కేసులు ఎత్తి వేయాలని ప్రభుత్వం న్ని డిమాండ్ చేశారు.తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సొంత గ్రామం బెల్కటూరు దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భారత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులాస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని హెచ్చరించారు.తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సొంత జిల్లాలోనే,కుల వివక్ష అంటరానితనం,దళితులపై దాడులు జరగడం సిగ్గు చేటు అని ఇప్పటికైనా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా ఎస్పీ గారికి ఆదేశాలు జారీ చేసి నిందితులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.తాండూర్ మండలం,బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం చేసుకొని అదే రోజు భారత్ ఊరేగింపు చేస్తున్న సందర్భంలో దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని,దళితులపై దాడి చేసిన,


దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని,దళితులపై దాడి చేసిన అగ్రకుల కులదూహంకారులు, పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సం॥ రాలు అవుతున్న, మెరిసిపోతున్న తెలంగాణ అని రేవంత్ రెడ్డి ఇంకో వైపు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేకంగా మన గౌరవ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డం ప్రసాద్ గారు పుట్టిన సొంత గ్రామంలో దళితులు వివాహం భరత్ ఊరేగింపు చేసుకొని దురదృష్టం ఉంది.దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం,సమానత్వం,

17 ప్రకారం కువివక్ష నిషేద్దాం,

21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలారాస్తున్న ప్రభుత్వం,పోలీస్ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డురం అన్నారు.ఘటన జరిగి 28 రోజులు గడుస్తున్నా నేటికీ ఆ గ్రామాన్ని,జిల్లా కలెక్టర్గారు, జిల్లా ఎస్ పి ఆ గ్రామాన్ని సందర్శించక పోవడంపై అధికారులపై పలు అనుమానాలకు తావు ఇస్తుందన్నారు.ఆ గ్రామంలో దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదు.ఆ గ్రామం లో కులవివక్ష,అంటరానితనం దళితులపై దాడులు,దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న ఆ దళితులు ఎన్నిసార్లు సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.కొడంగల్ ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం వర్గం లొ దళితుల పంట పోలలో అక్రమంగా రోడ్డు వేసి భయభ్రాంతులకు గురిచేసి బెదిరిస్తున్న అధికార పార్టీ నాయకుల పై చట్ట పరం అయినా చర్యలు తీసుకోవాలి. అని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఎస్పి ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించి బాధితులను పరామర్శించి దళితులను దేవాలయం ప్రవేశం కల్పించి,నిందితులను అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశార.ఇప్పటికైనా తాండూర్ డిఎస్పి గారు తక్షణమే అరెస్ట్ చేయకపోతే కేవీపీస్,దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్షమప్ప,దప్పు వెంకటయ్య కేవీపీస్ సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శ్రీ బిరదర్ దత్తు





సత్య మేవ జయతే - మనూర్ మనూర్ మండల పరిధిలోని దోసపల్లి గ్రామం లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బిరదర్ దత్తు గారు మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని బిరదర్ దత్తు గారు అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజుల అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరో విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. హామీ ఇచ్చారు మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు,

ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని అన్నాడు ఈ కార్యక్రమంలో వారితో శరణప్ప,కుశప్ప సింగూర్ సత్య నారాయణ.శేరి జగనాథ్, నాగయ్య,విజయ్, రాజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాజీయే రాజ మార్గం






## సిసి నెం 09/2019 ఏడు సంవత్సరాల పోలీస్ కేసు పరిష్కారం

## రాజీ చేయదగ్గ కేసులలో కోపతాపాలు మర్చిపోయి ఇరువర్గాలు రాజీ కుదుర్చుకోవడమే ఉత్తమం

## జాతీయ లోక్ అదాలత్ క్రమంలో భాగంగా ప్రసంగించిన న్యాయమూర్తి

## ఎం. హేమలత,జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్

### మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల ప్రకారం, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం. హేమలత. జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వీరు మాట్లాడుతూ నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్నటువంటి సిసి నెంబర్:09/2019 పోలీస్ కేసును బాధితుడు తలారి విట్టల్, నిందితులు: కంచనపల్లి పోచయ్య, కంచన్పల్లి శ్రీకాంత్, కంచన్పల్లి పోచమ్మ, ఇరువురి మధ్య రాజీ కుదుర్చుకొని జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించబడిందని అన్నారు. అనంతరం జాతీయా లోక్ అద్దాలకును పురస్కరించుకొని న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో ఇరువర్గాలు తగదా పడి కోపతాపాలు పెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం కంటే రాజీ చేయదగ్గ కేసులలో ఇరు వర్గాలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకొని ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు,నర్సాపూర్ కోర్టులో చాలా రోజులుగా కొనసాగుతున్న పోలీస్ కేసును జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిస్తూ, బ్యాంకు పి.ఎల్.సి. ల ద్వారావివిధ బ్యాంకులలో మొండి బకాయిలను కూడా పరిష్కరించడం జరిగింది ఉన్నారు.ఈ కార్యక్రమంలో: ఆర్. రాఘవేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్. పి.సుధాకర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది. నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, నర్సాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ లింగం, లోక్ అదాలత్ న్యాయవాది, లీగల్ సర్వీస్ న్యాయవాది, న్యాయవాదులు, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొనడం జరిగింది.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి.

## లిటీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి.

## లిప్రైవేటు పాఠశాలలను జాతీయం చేయండి,

## వికారాబాద్ జెడ్పి జిపిఎఫ్ లో అవినీతిని అరికట్టండి : టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ







సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు పిఆర్సి 2023 రిపోర్టును వెంటనే తెప్పించుకొని అమలుపరచాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీసమావేశంలో టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది వికారాబాద్ జిల్లా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి పి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ ,ప్రభుత్వ రంగ సంస్థలకు పి.ఆర్.సిని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు 2023 జూలై నుండి అమలు కావలసిన పిఆర్సి ఇవ్వకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వం డిఏ లు ప్రకటించడం .పి ఆర్ సి అమలు విస్మరించడం సహేతుకం కాదని జూలై 2023 వరకు వచ్చే డి ఏ లను పిఆర్సి లో కలిపి పి.ఆర్.సిని అమలు చేయాలని తరువాత డిఏలను విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రైవేటు పాఠశాలలనును కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని దీనిని నివారించుటకు ప్రభుత్వ బళ్లను బలోపేతం చేస్తూ ప్రైవేటు బడులను నిరాకరించాలని, ఎన్ఈపి2020ని రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచకుండా చర్యలు తీసుకోవాలని ,ప్రభుత్వ బడు లలో నర్సినితరగలు ప్రారంభించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని ,ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్చుకొనుట ఒక ఉద్యమంచేపట్టాలని, ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వము తమ ఆధీనంలోకి తీసుకొని జాతీయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాములు ఉపాధ్యక్షులు నర్సింలు జమున కోశాధికారి మోహిస్ ఖాన్ జిల్లా కార్యదర్శులు బాబురావు ,పవన్ కుమార్ ,కృష్ణవేణి ,సలీం ,ముత్యప్ప శివరాజ్ జిల్లాలోని 20 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కమిటీ సభ్యులు తదితరులుపాల్గొన్నారు

## వివిధ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





మనూర్ మండలం బెల్లాపూర్ గ్రామానికి చెందిన ఆసిఫ్ గారి తమ్ముని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, ఖేడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, ముజీబ్ పటేల్, లక్ష్మారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నవాబ్ పటేల్, నజీబ్ మియా, మన్నన్, దస్తగిరి, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు. లినారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన మోసిన్ గారి తమ్ముని వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు ఖేడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, దస్తగిరి, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## వర్షాకాలం వచ్చినా తీరని నీటి కష్టాలు

### -కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కరువు కాటకాలను తెచ్చింది

### కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన మార్పు ఇదేనా



సత్య మేవ జయతే నారాయణఖేడ్కంగ్టి మండలం జీడిగితండాలో మిషన్ భగీరథ త్రాగునీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాకు తాగడానికి మరియు వాడుకోవడానికి నీరు లేక ఒకే బోరు దగ్గర తాండ ప్రజలం అందరం నీటిని తీసుకుని చాలా దూరం నడుచుకుంటూ నీటిని మోసుకుంటూ వస్తున్నామని తెలిపారు..గత ప్రభుత్వంలో మా తండాలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు రోజు వచ్చేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా తాండాకు నీరు రావడం లేదు అని తెలిపారు..

వర్షాకాలం మొదలైన కూడా మా తండాకు నీరు రావడంలేదని ఇది కాలం తెచ్చిన నీటి కరువు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నీటి కరువు అని తాండ ప్రజలు తెలిపారు..

సత్యమేవ జయతే


# ఎడమవైపు నిద్రపోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు..
# తెలిస్తే మీరు కూడా ఇలానే నిద్రపోతారు..

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడమవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..మన పూర్వీకులు పెట్టిన నియమాలు, సాంప్రదాయాలు నేటి తరానికి చాదస్తంగా కనిపించవచ్చు.. కానీ ఆ నియమాల్లో శాస్త్రీయ కోణం దాగి ఉందని ఇప్పటికే అనేక విషయాల్లో రుజువైన సంగతి తెలిసిందే. ఇక ఆహారం తినే విషయంలోనే కాదు..శరీరానికి విశ్రాంతినిస్తూ నిద్ర పోయే విషయంలో కూడా మన పెద్దలు కొన్ని నియమాలను పెట్టారు.

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడమవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..

భోజనం చేసిన అనంతరం జీర్ణం చెయ్యటానికి జఠరాగ్ని యాక్టివేట్ అవుతుంది. మెదట మెదడు లోని రక్తం , తర్వాత ఇతర అవయవాల్లోని రక్తమంతా తిన్న ఆహారాన్ని పచనం చేయడానికి పొట్ట భాగానికి చేరుతుంది. అపుడు మెదడు విశ్రాంతిని కోరుకుంటుంది. అందువలన నిద్ర వస్తుంది. తగినంత నిద్ర విశ్రాంతి శరీరానికి మంచిది.

ఉదయం లేక మధ్యాహ్న భోజనం తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు ఖచ్చితంగా నిద్ర పోవలెను. ఏ కారణం చేతనైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేని వారు కనీసం 10 నిమిషాల పాటు వజ్రాసనం వేయాలి. ఇక రాత్రి భోజనం తర్వాత వెంటనే నిద్ర పోకూడదు. కనీసం రెండు గంటల గ్యాప్ ఇచ్చిన అనంతరం నిద్రపోవాలి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోతే డయాబెటీస్, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. పడుకునే విధానం: ఎడమ ప్రక్కకు తిరిగి , ఎడమ చెయ్యి తలకిందకు వచ్చే విధంగా పడుకొని విశ్రమించాలి . ఇలా నిద్రపోవడాన్ని వామ కుక్షి అవస్థలో విశ్రమించటం అంటారు. ఎవరైనా అలసటకు గురైనప్పుడు ఇలా ఎడమ వైపున తిరిగి పడుకుంటే అలసట తొలగి పోతుంది. మిగతా రోజంతా ఉత్సాహంగా పనులు చేసుకుంటారు.

ప్రయోజనాలు: గర్భిణీ స్త్రీలకు మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గర్భాశయంకు , కడుపులోని పిండానికి, మూత్ర పిండాలకు చక్కని రక్త ప్రసరణ జరుగును . వెన్ను నొప్పి , వీపు నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. భోజనం తర్వాత జరిగే జీర్ణక్రియలో సహాయ పడుతుంది . వీపు , మెడ నొప్పులున్నవారికీ ఉపశమనం ఇస్తుంది. శరీరంలో వున్న విష, వ్యర్ధ పదార్ధలని తొలగించే రసాయనాలకు తోడ్పడుతుంది . కాలేయం, మూత్ర పిండాలు సక్రమంగా పని చేస్తాయి . జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగుతుంది. గుండెకు శ్రమ తగ్గి సక్రమంగా పని చేస్తుంది. ఉదయం అలసట లేకుండా ఉత్సాహంగా వుంటారు.





## డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యాలలో అత్యంత ప్రమాదకరమైనది ఏది..? మూడు వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు

వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా..

వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల రోగులు పెద్ద సంఖ్యలో కనిపిస్తారు. ఇటీవలి నివేదిక ప్రకారం.. జూలై మొదటి 10 రోజులలో ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో డెంగ్యూ రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. డెంగ్యూ-మలేరియా లేదా చికున్‌గున్యా చాలా ప్రమాదకరమైనవి. అలాగే ప్రతి సంవత్సరం వాటి కారణంగా చాలా మంది మరణిస్తున్నారు. అందుకే వాటిని నివారించడంపై దృష్టి పెట్టాలి. ఈ మూడు వ్యాధులను అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే వాటిని సమర్థవంతంగా నివారించవచ్చు. ఈ మూడింటికి తేడా ఏమిటో తెలుసుకుందాం..

డెంగ్యూ: డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్. ఈ వైరస్ సోకిన దోమలు పగటిపూట ఎక్కువగా కుడతాయి. అందుకే ఫుల్ స్లీవ్ దుస్తులు ధరించాలని ప్రజలకు సూచిస్తున్నారు వైద్యులు. సాధారణ జ్వరం నుంచి అధికంగా వచ్చే అవకాశాలు. ఫ్లూ వంటి లక్షణాలతో పాటు కొన్ని సందర్భాలలో రక్తస్రావం, రక్తపోటు లెవల్స్ పడిపోవడం, మరణం కూడా సంభవించవచ్చు. డెంగ్యూ జ్వరం కారణంగా రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా తగ్గుతాయి. అతి పెద్ద విషయం ఏమిటంటే, వ్యాధి సోకిన వ్యక్తిని సంప్రదించడం వల్ల డెంగ్యూ జ్వరం రాదు. దీన్ని నివారించడానికి, దోమలను నివారించాలి.మలేరియా: డెంగ్యూ లాంటి మలేరియా కూడా ప్రమాదకరం. ఈ వ్యాధి పరాన్నజీవి వల్ల వస్తుంది. పరాన్నజీవి సోకిన దోమలు కుట్టడం వల్ల మలేరియా సోకుతుంది. మలేరియాలో, అధిక జ్వరం మరియు వణుకు ఇవ్వడం ద్వారా చలిగా అనిపిస్తుంది. మలేరియా కూడా తీవ్రంగా ఉంటుంది. దీని కారణంగా, ఊపిరితిత్తులలో ద్రవం పేరుకుపోతుంది, దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కొన్నిసార్లు మలేరియా కిడ్నీ-కాలేయం కూడా దెబ్బతింటుంది. అయితే, ఈ వ్యాధిని మందులతో నయం చేయవచ్చు.

**ఇవి కూడా చదవండి**

కారంతో కూడిన ఆహారం తిన్న తర్వాత కడుపు మంటగా ఉందా..? ఇలా చేయండి!

ఆ వయస్సు వారిని వేధిస్తున్న రుతుక్రమ సమస్య.. ఆయుర్వేద చిట్కాలతో దూరం కావాల్సిందే..!

ఈ నాలుగు డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి..? ఇవి రోజువారీ ఆహారంలో చేర్చుకోండి

చికున్‌గున్యా: చికున్‌గున్యా కూడా దోమల వల్ల వచ్చే వ్యాధి. ఇది చికున్‌గున్యా వైరస్ ద్వారా వ్యాపిస్తుంది. దీని మొదటి లక్షణాలు జ్వరం, చర్మంపై దద్దుర్లు. జ్వరం అకస్మాత్తుగా వస్తుంది. చాలా వేగంగా ఉంటుంది. దీంతో పాటు కీళ్ల నొప్పులు, తలనొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు కూడా రావచ్చు. చికున్‌గున్యాకు నిర్దిష్ట యాంటీవైరల్ ఔషధం లేదు. దోమల వల్ల వచ్చే ఇతర వ్యాధుల మాదిరిగానే దీనిని చికిత్స చేస్తారు. చికున్‌గున్యా బారిన పడిన రోగులు పుష్కలంగా నీరు, ద్రవాన్ని తాగడం మంచిది.దోమల వల్ల వచ్చే వ్యాధులను నివారించే మార్గాలుఫుల్ స్లీవ్ దుస్తులు ధరించండి.రాత్రి పడుకునేటప్పుడు కిటికీలు, తలుపులు మూసి ఉంచండి.దోమతెర ఉపయోగించండి. దోమల కాయిల్స్‌ను నివారించండి.




## దేశంలో 10 కోట్లు దాటిన మధుమేహుల సంఖ్య..
# శరవేగంగా విస్తరిస్తున్న షుగర్ వ్యాధి

మధుమేహం..! ప్రపంచ సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధి ఇది..! క్రమశిక్షణ తప్పిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లతో మనుషులు ఈ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారు. ఈ వ్యాధి హఠాత్తుగా ప్రాణాలు తీయకపోయినా చెట్టుకు చెదలు పట్టినట్లుగా మనిషి ఒంట్లో చేరి.. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ఒక్కో అవయవాన్ని నిర్వీర్యం చేస్తూ చివరకు మరణానికి చేరువ చేస్తుంది..! అయితే, మన దేశంలో ఇది మరింత వేగంగా విస్తరిస్తున్నది..! కేవలం గత నాలుగేళ్లలోనే దేశంలో మధుమేహుల సంఖ్య 44 శాతం పెరిగిందని తాజా అధ్యయనంలో తేలింది

**13.6 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు**

దేశంలో మధుమేహం విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. 2019లో 7 కోట్లుగా ఉన్న ఆ సంఖ్య కేవలం నాలుగేండ్లలో 44 శాతం పెరిగింది. అంతేగాక ప్రస్తుతం దేశంలో ప్రీడయాబెటిక్స్ (త్వరలో మధుమేహం బారినపడే అవకాశం ఉన్నవాళ్లు) సంఖ్య కూడా భారీగా పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా 13.60 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. అంటే దేశం మొత్తం జనాభాలో ప్రీడయాబెటిక్స్ సంఖ్య 15.3 శాతంగా ఉన్నది.




**గోవాలో ఎక్కువగా మధుమేహుల శాతం**

ఇక రాష్ట్రాల వారీగా చూస్తే గోవాలో డయాబెటిక్ రోగుల శాతం (26.4 శాతం) ఎక్కువగా ఉన్నది. పుదుచ్చేరి (26.3 శాతం), కేరళ (25.5 శాతం) ఆ తర్వాత వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా చూస్తే దేశం మొత్తం జనాభాలో 11.4 శాతం మంది మధుమేహం వ్యాధిగ్రస్తులు ఉన్నారు. మధుమేహుల సంఖ్య తక్కువగా ఉన్న ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు తాజా అధ్యయనం హెచ్చరికలు చేసింది. రాబోయే ఐదేళ్లలో ఆయా రాష్ట్రాల్లో షుగర్ రోగుల సంఖ్య శరవేగంగా పెరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించింది.

**యూపీలో ప్రతి డయాబెటిక్ పేషెంట్‌కు నాలుగు ప్రీడయాబెటిక్ కేసులు**

ఇక గోవా, కేరళ, తమిళనాడు, చండీగఢ్‌లలో డయాబెటిస్ కేసులతో పోలిస్తే ప్రీడయాబెటిక్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. పుదుచ్చేరి, ఢిల్లీల్లో డయాబెటిక్, ప్రిడయాబెటిక్ కేసులు సమంగా ఉన్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో డయాబెటిక్ రోగుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నదని పరిశోధకులు తెలిపారు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో డయాబెటిక్ రోగుల సంఖ్య కేవలం 4.8 శాతంగా ఉన్నది. కానీ అక్కడి ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య మాత్రం 18 శాతానికి పైగా ఉన్నది. అంటే జాతీయ సగటు 15.3 శాతం కంటే ఇది చాలా ఎక్కువ. ఆ రాష్ట్రంలో ఒక్క డయాబెటిక్ పేషెంట్ ఉంటే.. నలుగురు ప్రీడయాబెటిక్స్ ఉన్నారన్నమాట. వీళ్లంతా డయాబెటిక్ రోగులుగా మారితే అత్యధిక షుగర్ రోగులు ఉన్న రాష్ట్రంగా యూపీ నిలుస్తుంది.

సిక్కింలో డయాబెటిక్స్, ప్రీడయాబెటిక్స్ రెండూ ఎక్కువే

మధ్యప్రదేశ్‌లో ప్రతి డయాబెటిక్ పేషెంట్‌కు ముగ్గురు ప్రీడయాబెటిక్ లక్షణాలు కలిగినవాళ్లు ఉన్నారు. సిక్కింలో డయాబెటిక్ రోగులు, ప్రీడయాబెటిక్స్ సంఖ్య రెండూ ఎక్కువగానే ఉన్నాయి. ప్రీడయాబెటిక్ అంటే శరీరంలో షుగర్ స్థాయిలు ఉండాల్సిన దానికంటే కాస్త ఎక్కువగా ఉంటాయి. కానీ టైప్-2 డయాబెటిక్‌గా పరిగణించాల్సినంత ఎక్కువగా ఉండవు. ఈ ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నవాళ్లు తమ జీవనశైలిని మార్చుకోకపోతే కొన్ని నెలల్లోనే డయాబెటిక్ రోగులుగా మారిపోవచ్చని, కొందరు ఆ తర్వాత కూడా ప్రీడయాబెటిక్స్‌గానే కొనసాగవచ్చని, మరికొందరు జీవనశైలిని మార్చుకుని, హెల్తీ డైట్, వ్యాయామాలతో ప్రీడయాబెటిక్ లక్షణాలను పోగొట్టుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# ఆకర్ష ఆక్సిడెంట్లు!

మేడమ్! నాలో వయసుకు మించిన వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ డాక్టర్‌ను సంప్రదిస్తే యాంటీ ఆక్సిడెంట్లు సిఫారసు చేశారు. అయితే, నాకో సందేహం. సౌందర్యానికి, యాంటీ ఆక్సిడెంట్లకు సంబంధం ఉన్నదా?

**ఓ పాఠకురాలు**

మీ డాక్టర్ సలహా సరైందే. వయసు పెరిగేకొద్దీ చర్మం నిగారింపును కోల్పోతుంది. నిస్తేజం అవుతుంది. ముడతలు వచ్చేస్తాయి. ఈ మార్పును ఎవరూ ఆపలేరు. కాకపోతే, తగిన జాగ్రత్తలతో ఆ తీవ్రతను తగ్గించవచ్చు, ఆ పరిణామాన్ని కొంత మేర వాయిదా వేయవచ్చు. ఈ ప్రయత్నంలో యాంటీ ఆక్సిడెంట్స్‌దే కీలక భూమిక. చర్మం బిగుతుగా ఉండేందుకు, కళగా కనిపించేందుకు, నునుపుదేలేందుకు.. యాంటీ ఆక్సిడెంట్ల సహకారం అవసరం.

విటమిన్-ఎ, సి, ఇలలో ఇవి లభిస్తాయి. టమాట, పాలకూర, అల్లం, గ్రీన్ టీ, పుచ్చకాయ, డార్క్ చాకొలెట్ మొదలైన వాటిలో కూడా యాంటీ ఆక్సిడెంట్స్ అపారంగా ఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఉన్నవారికి ఏ సప్లిమెంట్లతోనూ పెద్దగా పని ఉండకపోవచ్చు. అయినా అవసరం అనిపిస్తే వైద్య నిపుణులను సంప్రదించండి.

# బయోటిక్స్ అభయం

తిండి అరగడం కోసం, బలమైన రోగ నిరోధక వ్యవస్థ కోసం, నిలకడైన మూడ్ కోసం.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు చేకూరాలంటే పొట్టకు మంచి చేసే పదార్థాల గురించి తెలుసుకోవాల్సిందే. పొట్ట లోపల ఉన్న మంచి బ్యాక్టీరియాను పెంపొందించడానికి మనం తీసుకునే ఆహారాన్ని ప్రీబయోటిక్ ఫుడ్ అంటారు. మొక్కల నుంచి లభించే ఫైబర్ పొట్టలో మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని సమకూరుస్తుంది. అలా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ద

అరటిపండ్లు, ఉల్లిగడ్డలు, వెల్లుల్లి, జెరూసలేం ఆర్టిచోక్స్ (పొద్దు తిరుగుడు జాతికి చెందిన మొక్క), ఆస్పరాగస్ (తెలుగులో పిల్లితేగ అంటారు లిల్లీ జాతికి చెందింది), ఆపిల్, డాండీలియన్ గ్రీన్స్, ఓట్స్ మంచి ప్రీబయోటిక్ పదార్థాలు.

**ప్రొబయోటిక్స్..**


మన ఆహారంలోని కొన్ని రకాల సజీవ బ్యాక్టీరియా పొట్టలోకి వెళ్లి అక్కడున్న మంచి బ్యాక్టీరియాను కోట్లాదిగా పెంచుతుంది. ఇలాంటి పదార్థాలనే ప్రొబయోటిక్స్ అంటారు. పెరుగు, యోగర్ట్ లాంటివి పొట్టకు మేలుచేసే ప్రొబయోటిక్స్.

**పోస్ట్‌బయోటిక్స్...**

ప్రీబయోటిక్ పదార్థాల మీద ఆధారపడి ప్రొబయోటిక్స్ అభివృద్ధి చెందుతాయి. ఈ రెండిటి కలయిక వల్ల ఏర్పడే ఉప ఉత్పత్తులే పోస్ట్‌బయోటిక్స్. ఇవి పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నెమ్మదింపజేస్తాయి. దీనికోసం ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ ఆహార పదార్థాలు రెండిటిని వేరువేరుగా తీసుకోవాలి.

**సింబయోటిక్స్..**

పొట్ట ఆరోగ్యం కోసం ఇచ్చే సప్లిమెంట్లలో ఈ పదం కనిపిస్తుంది. ఇది ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ మిశ్రమం. అయితే ఈ రెండు సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు తినడం కంటే, వీటి మిశ్రమాన్ని ఒకేసారి తీసుకోవడం ప్రభావవంతంగా ఉంటుందా? అనేదానిపై పరిశోధనలు స్పష్టతను ఇవ్వలేదు. కాబట్టి, సింబయోటిక్ సప్లిమెంట్లు వాడే విషయంలో డాక్టర్ సలహా తప్పనిసరి.



# అనిర్వచనీయమైన అనుభూతిని పంచే పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!





అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళ్లు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!!

11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో- ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.

పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.

# పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!







సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహల స్వర్గధామం. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే- తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే- ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ది పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా- అక్కడ రోడ్లు, హొటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం- ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

**సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.**





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ



పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.

సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది. 7/ 9 సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.

సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.

లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.

లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.

ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.

ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.

## ఎడిటోరియల్

# రక్తదానం.. మానవతా ధర్మం

ఓ గొప్ప సేవా భావానికి, ఓ మానవత్వానికి నిదర్శనంగా నిలిచే రోజు గుర్తుకు వస్తుంది. అదే అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం. మనుషుల్లో నిజమైన మానవత్వాన్ని, కరుణను, నిస్వార్థతను ప్రతిబింబించే అద్భుతమైన సందర్భం ఇది. ఈ రోజు, మనకు తెలిసిన, తెలియని వేలాది మంది రక్తదాతల సేవలను స్మరించుకునే, గౌరవించుకునే రోజు మాత్రమే కాదు %-% మరెంతో మందిలో రక్తదానం చేయాలనే స్ఫూర్తిని కలిగించే రోజు కూడా. ఒక్కోసారి మనం చేసే చిన్న సహాయం ఎన్నో లక్షల కుటుంబాలను నిలబెడుతుంది. రక్తదానం అచ్చంగా, స్వచ్ఛంగా అలాంటి సహాయమే. రక్తాన్ని ఇవ్వడం కోసం మనం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. కానీ, మనం ఇచ్చే ప్రతి ఒక్క రక్తపు బొట్టు లక్షల జీవితాలకు ఊపిరిగా నిలుస్తుంది. మన రక్తంలో ఉన్న జీవశక్తి ఇంకొకరికి శ్వాసగా మారుతుంది. రక్తదానం మనిషి చేసే అన్ని దానాల కంటే చాలా గొప్పది. వాస్తవానికి ఇది దానం చేయడం కాదు ప్రాణం పోయడం.ప్రతి బ్లడ్ బ్యాంక్ ( దగ్గర, హాస్పిటల్ దగ్గర పరిస్థితులను గమనించగలిగితే ఈ వాస్తవికత మనకు అర్థమవుతుంది. ప్రతి రెండు నిమిషాలకో వ్యక్తికి భారతదేశంలో రక్తం అవసరం అవుతుందని కొన్ని గణాంకాలు చెబుతున్నాయి. గర్భిణీలు సురక్షితంగా బిడ్డకు జన్మనివ్వాలంటే, రోడ్డు ప్రమాద బాధితులు మరలా తమ జీవితాన్ని, కుటుంబ భవిష్యత్తును చూడాలంటే, క్యాన్సర్, ఇతర తీవ్రవ్యాధులతో పోరాడుతున్న వారిలో ఆశను బతికించాలంటే రక్తదానమే ప్రాణాధారం. ఇలాంటి సందర్భాల్లో రక్తదానం అక్షరాలా ఓ సంజీవినిగా మారుతుందని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. అయితే, ఆందోళన పడవలసిన వాస్తవం ఏమిటంటే, మన దేశంలోని అనేక హాస్పిటళ్లూ, బ్లడ్ బ్యాంకులూ అవసరమైనంత రక్తనిల్వలను కలిగి లేవు. ప్రతి రోజు వేలాది మందికి రక్తం అవసరమవుతున్నా, అందుబాటులోలేక బాధితులు ప్రాణాలను కోల్పోతున్నారు.ఈ కొరతను అధిగమించగల శక్తి మనందరిలో ఉంది. అందుకే ప్రజలందరిలో ముఖ్యంగా యువతలో, రక్తదానం పట్ల స్పష్టమైన అవగాహన కల్పించాలి. రక్తదానం చేయడాన్ని కేవలం ఓ సేవగానే కాకుండా ఒక బాధ్యతగా కూడా భావించాలి.రక్తదానం చేయడం వలన మనకు శారీరిక, మానసిక ఆరోగ్యాలతో పాటు ఆత్మసంతృప్తి కలుగుతుంది. ఇది మనల్ని ఎవరు గుర్తించకపోయినా కూడా కలిగే నిజమైన ఆత్మసంతృప్తి. అంతేకాదు, మన మీద మనకి గౌరవం పెరుగుతుంది. ప్రతి రక్తదానంతో శరీరంలోని అదనపు ఐరన్ మోతాదును తగ్గించుకోవచ్చు. ఇది గుండెపోటు వంటి సమస్యల అవకాశాలను తగ్గిస్తుంది. మరిన్ని పరిశోధనల ప్రకారం, రక్తదానం చేసే వారికి గుండె ఆరోగ్య పరిస్థితులు మెరుగుగా ఉంటాయని తేలింది. ఒక జీవితాన్ని కాపాడినప్పుడు కలిగే ఆనందం చాలా అమూల్యమైనది, వెలకట్టలేనిది. రక్తదానం చేయడం వలన మనలో మానవతా దృక్పథం పెరుగుతుంది. ఈ జీవితం మనకోసమే కాదు ఇతరుల కోసం కూడా అనే సామాజిక భావం మనలో చిగురిస్తుంది. ఈ భావన మనల్ని మరింత బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్ది మనకు గౌరవాన్ని తీసుకొస్తుంది. వయస్సు 18 నుండి 65 ఏళ్ళ మధ్యలో ఉండి, ఆరోగ్యంగా ఉండేవారు రక్తదాతలుగా మారవచ్చు. మధుమేహం, బిపి వంటివి ఉన్నవారైనా, వాటిని నియంత్రణలో ఉంచి డాక్టరు సలహా మేరకు రక్తం ఇవ్వవచ్చు. ప్రతి రక్తదాత ఒకరి జీవితాన్ని మార్చడమే కాదు, తమను తాము గొప్పగా చూసుకునే అవకాశం పొందుతారు! ఒక మనిషి మానవతా వాదిగా మారటానికి మొట్టమొదటి అడుగు రక్తదానం.సామాజిక బాధ్యత గల ప్రతి ఒక్కరూ రక్తదానాం చేసి తమలోని మానవత్వాన్ని చాటుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రతి ఒక్కరూ రక్తం ఎందుకు ఇవ్వాలని ఆలోచించడం మాని, ఎప్పుడు ఇవ్వాలని ఆలోచించాలి. మనిషి తన మేధస్సును అనుకరించగల కృత్రిమ మేధస్సును సృష్టించాడు గాని కృత్రిమ రక్తాన్ని సృష్టించలేకపోయాడు. మనం ఒక్కసారి రక్తం ఇవ్వడం ద్వారా ఒక వ్యక్తిని కాదు, ఆ వ్యక్తి మీద ఆధారపడి బతుకుతున్న ఓ కుటుంబాన్ని బతికించగలం.

# పేదరికం తగ్గింది అంకెల్లోనే!





ప్రజలకు ఆకలి కోసం అన్నం, కాలక్షేపం కోసం తమాషాలు చూపెట్టండి. వాళ్లు ఎప్పటికీ మీ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతిఘటించరు, తిరుగుబాటు చేయరు' అని క్రీస్తుశకం రెండవ శతాబ్దానికి చెందిన డెసిమస్ జూనియర్ జువెనెయిల్స్ చేసిన హెచ్చరిక. ఇది తమాషాగానే అనిపించవచ్చు. కానీ ఇది ఈనాటికీ పరిపాలకులు తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నారు. డెసిమస్ జునియస్ జువెనెయిల్స్ ఆనాటి రోమ్ సామ్రాజ్యంలో ఒక కవి. ఆయన తమాషా కవి. ఆయన రాసిన కవితల పుస్తకం పేరు కూడా 'సెసైర్స్. కొంత మంది కవులు పది కవితలు రాసినా చరిత్రలో నిలిచిపోతారు. చాలా మందికి ఆయన చెప్పిన రెండు చిన్నపదాలు, వాటిని నేను తెలుగు కోసం విస్తరించి రాశాను. అవి "గివ్‌దెమ్ బ్రెడ్ అండ్ సర్కస్, అండ్ దెవిల్ నెవర్ రివోల్ట్" అంటే ఒక రెండు చిన్న వాక్యాలతో కొన్ని వేల పేజీల సారాంశాన్ని ఇమిడ్చాడు. అప్పటి నుంచి చాలా మంది రాజులు, చక్రవర్తులు ఇటువంటి విధానాలనే అవలంబిస్తున్నారు. ప్రజలు కూడా కొన్ని సార్లు ఇటువంటి కుటిల ఆలోచనలకు, విధానాలను లొంగిపోతున్నారు.దానితో సమాజంలో సంక్షోభం (%జతీఅంఅం ంశీఎఅవ్ఎ%) మరింత పెరిగి తీర్చలేని సమస్యలను సృష్టిస్తోంది. కోట్లాది మంది ప్రజలను ఇంకా ఎన్నో కష్టాల పాలు చేస్తున్నది. ప్రస్తుతం మన దేశంలో అదే జరుగుతున్నది. సమాజం పైకి కనిపించినంత సంతోషంగా, ప్రశాంతంగా లేదు. సముద్రంలో శక్తివంతమైన బడబాగ్ని దాగి ఉన్నట్టే ప్రజల్లో ఎంతో ఆవేదన, ఆవేశం దాగి ఉన్నవి. అయితే అవేవి వాళ్ల ఆలోచనల్లో రాకుండా చేయడానికి అంది వచ్చిన టెక్నాలజీని, రంగు రంగుల మాయా ప్రపంచాన్ని, జీవితాలే ఒక సర్కస్‌గా ఈ సమాజం, పాలకులు తయారు చేస్తున్నారు. ఆ తర్వాత వారేమీ చెప్పినా, ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా, ప్రసారం చేసినా ప్రజల్లో చలనం లేదు. అది ఎంతటి విషాదమైనా క్షణాల్లో మరిచిపోగలిగే అపహాస్యమైన హాస్యాలతో కూడిన వినోదాలను ప్రజలకు వడ్డిస్తున్నారు. నిన్నటి ఘోరమైన విమాన ప్రమాదాన్ని కూడా మనం ఒకటి, రెండు రోజుల్లో మరిచిపోగలం. ఎందుకంటే మన ముందు మాయా ప్రపంచం సృష్టించిన సర్కస్ ఉన్నది.

ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే, ఇటీవల ప్రపంచ బ్యాంకు ఒక నివేదికను తయారు చేసి మన మీద వదిలింది. మన దేశంలో 2011 12 సంవత్సరంలో 27.1 శాతంగా ఉన్న ఘోర కరువు 2022 23 వచ్చే సరికి అది 5.3 శాతానికి తగ్గిపోయింది. ఇది సంతోషకరమైన వార్తే. అయితే ఇది నిజమేనా? మన కళ్ళ ముందున్న పరిస్థితులు దానికి సాక్షంగా ఉన్నాయా? అనేది మనం పరిశీలించాలి. చాలామంది దాని నిజానిజాలు తేల్చడానికి ఉత్సాహం చూపడం లేదు. చాలా మంది మేధావులు మౌనంగా ఉన్నారు. ప్రజల విషయానికొస్తే, అది వాళ్ల దృష్టిలో కూడా లేదు. కొద్ది మంది, కొన్ని మీడియా సంస్థలు ఈ విషయాన్ని కొంత చర్చచేసే ప్రయత్నం చేశాయి, చేస్తున్నాయి. అందరికి అందరూ సర్కస్‌లో లేరు, మాయా తెరలు కప్పుకొని జీవించడం లేదు. వాస్తవ లోకంలో సత్యాన్వేషణలో ఉన్నారు.అది సంతోషం. ప్రపంచ బ్యాంకు పేదరికానికి ఒక రేఖ గీసింది. గతంలో ఒక వ్యక్తి పేదరికం నుంచి బయట పడాడని నిర్ధారించడానికి ఒక కనిష్ట వినియోగ వ్యయాన్ని నిర్ణయించింది. 2.15 డాలర్లు. అయితే దానిని ఇప్పుడు మూడు డాలర్లుగా పెంచింది. అట్లా పెంచినా కూడా పేదరికం రేటు కూడా బాగా తగ్గింది. 2011 12 లో 16.2 ఉంటే, 202223 నుండి 2.3 శాతానికి తగ్గింది. జనాభాలో తగ్గింది, రేటులో కూడా తగ్గింది. దీనిని కళ్లు, చెవులున్న ఎవరైనా నమ్మే స్థితిలో ఉండకూడదు. అయితే దీని నిజానిజాలు చూద్దాం. ప్రపంచ బ్యాంకు ప్రకారం ఒక మనిషి మూడు డాలర్లు రోజుకు వినియోగం చేయాలి. అంటే ఒక కుటుంబంలో కనీసం నలుగురు ఉంటే ఆ కుటుంబ వ్యయం రోజుకు పన్నెండు డాలర్లు ఉండాలి. అంటే మన దేశ కరెన్సీలో ఈ రోజు లెక్కల ప్రకారం డాలరుకు 86.06 రూపాయలు. నలుగురికి కలిపి 344.24 అంటే 344 రూపాయలు ఒక కుటుంబానికి ఆదాయం ఉండాలి. ఖర్చు చేయాలి. నెలకు 10,327 రూపాయలు. సంవత్సరానికి 1,23,924 రూపాయలు ఆదాయం, ఖర్చుగాని ఉండాలి. ఇక్కడ రెండు విషయాలు, ఒక కుటుంబం పది వేల రూపాయలతో ఒక నెల జీవితాన్ని కొనసాగించగలదు. ప్రపంచ బ్యాంకు స్వయంగా ఇంతలో దుస్తులు, తిండి, ఇల్లు, వైద్యం, విద్య, ప్రయాణాలు, యాత్రలు అన్ని కలిసి ఉంటాయని ప్రపంచ బ్యాంకు ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న ధరలతో ఒక కుటుంబం అంటే నలుగురు సభ్యులు ప్రతి నెలా పది వేల రూపాయలతో ప్రపంచ బ్యాంకు పేర్కొన్న అన్ని వసతులను పొందగలుగుతారా? కనీసం జ్ఞానమున్న ఎవరైనా దీనిని నమ్మే స్థితిలో లేరు. అంటే ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం పదిహేడు కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. మన కళ్ల ముందు మన వాడలో, మన ఊళ్లో ముఖ్యంగా పేదల వాడల్లో ఎంత మంది ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం మంచి జీవితంలోకి వచ్చారు? పేదరికం నుంచి పేదలు బయటపడకపోగా మరింత మంది మధ్య తరగతి వర్గాలు పేదరికం అంచుల్లోకి వెళ్లాయి, వెళ్తున్నాయి.ప్రపంచ బ్యాంకు నిర్ధారించిన కనీస ఆదాయం, ఖర్చు ఈ రోజు చాలా మందికి లేదు. "2022 వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ రిపోర్టు" ప్రకారం ఒక శాతం జనాభా కలిగిన అపర కోటీశ్వరులు 22 శాతం జాతీయ ఆదాయాన్ని కలిగి ఉన్నారు. వీళ్లతో కలిపి 10 శాతం మంది సంపన్నులు 57 శాతం జాతీయ ఆదాయాన్ని సొంతం చేసుకున్నారు. మిగతా తొంబయి శాతం మందిలో 40 శాతం మంది ప్రతి సంవత్సరం 1.65 లక్షల ఆదాయం కలిగి ఉన్నారు. మిగిలిన 50 శాతం మంది కేవలం 71,163 రూపాయలు ఆదాయం కలిగి ఉన్నారు. ఈ లెక్క ప్రకారం చూసినా మన దేశంలో యాభై శాతం మంది పేదరికంలో ఉన్నట్లు గుర్తించాలి. దీనికి ఎవ్వరు సమాధానం చెప్పాలి. అదే సమయంలో ప్రపంచంలోని చాలా ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు ఎన్నో మానవాభివృద్ధి విషయాల మీద అధ్యయనాలు, సర్వేలు చేస్తున్నాయి. అందులో కొన్నింటిని నేను ఇక్కడ ప్రస్తావిస్తాను. పేదరికానికి నేరుగా సరిపోయే సర్వే గ్లోబల్ హంగర్ ఇండెక్స్. ఆకలి సూచిక నివేదికలో భారతదేశం స్థానం 2024 సంవత్సరం ప్రకారం 105వ స్థానం. సర్వే చేసిన మొత్తం దేశాల సంఖ్య 127 మాత్రమే. 127 దేశాల్లో భారత దేశం చివరినుంచి దగ్గరలో ఉంది. ఒకవేళ గత పదిహేను సంవత్సరాల్లో పేదరికం తగ్గిపోయి ఉంటే ఆకలి సూచిక కూడా తగ్గాలి. కానీ అది తగ్గలేదు. దీనిని 'కన్‌పర్న్ వరల్డ్ వైడ్" అనే సంస్థ ప్రతి సంవత్సరం తన నివేదికలను విడుదల చేస్తున్నది. మరో నివేదిక "మానవాభివృద్ధి సూచిక". ప్రపంచ మానవాభివృద్ధి నివేదికను యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ (యుఎన్‌ఒ) విభాగమైన 'యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యున్‌డిపి) నిర్వహిస్తున్నది. ఇందులో 2025 నివేదిక ప్రకారం భారతదేశ స్థానం 130. సర్వే చేసిన దేశాలు 193. అంటే ఇందులో కూడా మన ప్రగతి ఎక్కడ ఉందో మనం చూశాం. దీని ప్రకారం చూసినా మనం మానవాభివృద్ధిలో అట్టడుగున ఉన్నాం. అత్యంత ముఖ్యమైన మరో నివేదిక వరల్డ్ హ్యాపినెస్ ఇండెక్స్. ఇందులో 147 దేశాలలో అధ్యయనం జరగగా, మన స్థానం 118 మాత్రమే. ఇందులో మానవాభివృద్ధితోపాటు ఇంకా మానసిక, ప్రకృతిపరమైన రక్షణ అంశాలు కూడా ఉంటాయి.

ఇందులో మనం వందకు పైగా స్థానంలోనే ఉన్నాం. ఇందులో కుటుంబ తలసరి ఆదాయం, జీవనంలో మెరుగుదల, ఆరోగ్యకరమైన జీవితం, తనకు నచ్చిన విషయాలను ఎన్నుకొని ఆచరించే స్వేచ్ఛ, నిజాయితీ కలిగిన జీవనం, అవినీతి నుంచి విముక్తి లాంటి అంశాలు ఎన్నో ఉన్నాయి. ఇది ఈ రోజు మానవాభివృద్ధికి ఒక ప్రామాణికంగా నిలుస్తున్నది. ఇవి ప్రపంచ గమనాన్ని సూచిస్తున్న కొన్ని నివేదికలు మాత్రమే. అయితే భారతదేశంలోని ప్రజలకు సంబంధించిన కొన్ని లెక్కలు మన ప్రభుత్వమే సేకరించి ప్రకటించింది. అందులో పేదరికంతో ముడిపడి ఉన్న కొన్ని నివేదికలు చూద్దాం. అందులో పౌష్టికాహారం, రక్తహీనత, శిశు, మాతా మరణాలకు సంబంధించినవి. ఇందులో ముఖ్యంగా పౌష్టికాహారానికి సంబంధించి చూస్తే ముందుగా దాని ఫలితం మనిషి రక్తంలో కనిపిస్తున్నది. కనీస మంచి ఆహారం తీసుకున్న వ్యక్తుల్లో రక్తహీనత ఉండదు. కానీ మన దేశంలో మహిళల్లో 57 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నట్టు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. పిల్లలతో కలిపి ఇది 67 శాతానికి పెరుగుతున్నది.దీనికి మరొక విషయాన్ని జోడిస్తే మనకు విషయం అర్థం కాగలదు. ఎనీమియాఅంటే రక్తహీనత ఈ స్థాయిలో ఉంది కాబట్టే, కేంద్ర ప్రభుత్వం 'ఎనీమియా ముక్తి భారత్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. చివరగా ఒక విషయం చెప్పి ముగిస్తాను. మన దేశంలో చాలా కాలంగా పేదలకు సబ్సిడీ కింద ఆహార ధాన్యాలు ప్రత్యేకించి బియ్యం, గోధుమలు ఇస్తున్నారు. దీనికి పేదరికం ప్రామాణికం. దీని ప్రకారం 80 కోట్ల మంది ప్రజలు ఉచిత రేషన్ పొందుతున్నారు. దేశ జనాభా 140 కోట్లు అనుకుంటే, దానిలో 80 కోట్ల మంది ప్రజలు పేదరికంలో ఉన్నందున ఉచిత రేషన్ పొందుతున్నారు. దాదాపు 75 శాతం మంది ఉచిత రేషన్ పొందుతున్నారు. అంటే వీళ్లందరూ పేదలనే కదా మనం ఉచిత రేషన్ ఇస్తున్నారు. ఒక వైపు 75 శాతం జనాభా పేదరికంలో ఉన్నారని ఉచిత ఆహార ధాన్యాలు ఇస్తూనే, రెండో వైపు 5 శాతం మాత్రమే పేదలు ఉన్నారని ప్రపంచ బ్యాంకు ప్రకటించగానే దానిని తమ విజయంగా ప్రకటించి హర్షించడం ఎంత వరకు సబబు.దీనినే మనం మాయా ప్రపంచం అనక తప్పదు. ఇప్పుడు ప్రపంచ బ్యాంకు, ప్రభుత్వం వేరు వేరుగా ఈ లెక్కలు చేయలేదని మనం గమనించాలి. పేదరికం, నిరుద్యోగం, ఆకలి, అవమానం, అణచివేత, వివక్ష ఇంకా ఈ దేశాన్ని వదలి వెళ్లలేదు. ఇంకా రోజురోజుకూ వాటి తీవ్రత పెరుగుతున్నది. అయితే అవి కనిపించకుండా, వినిపించకుండా ఉండడానికి ఆకలిని తగ్గించడానికి అరకొర ధాన్యం సహాయాలు అందిస్తూ ఎటువంటి ఆలోచనలు రాకుండా మతం, కులం చర్చలు చేస్తూ సమయాన్ని వెళ్లదీస్తున్నారు. మనిషి తాను ఎవరో, తాను ఏమిటో, తన స్థానమెక్కడో తెలుసుకొనే వరకే ఈ రంగులు నిలబడతాయి. ఆ తర్వాత అవే వాటంతట అవే తొలగిపోతాయి. మనిషి ఏనాటికైనా సత్యాన్ని తెలుసుకోవాలి. అంతవరకు వేచి ఉండాలి.

# మళ్లీ రణరంగంలా పశ్చిమాసియా





%ఆగర్భ శత్రువులైన ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య రాజుకున్న పోరుతో పశ్చిమాసియా మరోసారి భగ్గుమంటోంది. ఇటీవల ఇరాన్‌తో అమెరికా జరిపిన అణుచర్చలు విఫలం కావడంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని ఇజ్రాయెల్ అమెరికా దన్నుతో దాడులు మొదలు పెట్టింది. గురువారం అర్ధరాత్రి నుంచి ఇరాన్ లోని అణుకేంద్రాలతోపాటు సైనిక స్థావరాలను లక్షంగా చేసుకుని క్షిపణులు కురిపిస్తోంది. అతిపెద్ద నతాంజ్ అణుశుద్ధి కేంద్రం తీవ్రంగా దెబ్బతింది. ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ సలామీ, ఆర్మీ చీఫ్ మహమ్మద్‌బాఘెరీ, ఖాత్ అల్ అన్‌బియా హెడ్‌క్వార్టర్స్ చీఫ్ అలి రషీద్, ఇరాన్ సుప్రీం లీడర్ సలహాదారు అలాషంఖాని సహా ఆరుగురు అణుశాస్త్రవేత్తలు, పలువురు కీలక వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో అత్యయిక స్థితిని ప్రకటించగా, ఇజ్రాయెల్ దేశమంతా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.రాన్ కూడా కొన్నిగంటల్లోనే ఇజ్రాయెల్‌పై వందకు పైగా డ్రోన్లతో దాడి చేసింది. వాటిని కూల్చివేసినట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇరాన్ అణుకార్యక్రమానికి గుండెకాయ వంటి ప్రదేశాన్ని ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించగా, ఈ దాడులకు ప్రతీకార చర్య తీవ్రంగా ఉంటుందని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హెచ్చరించారు. ఎప్పుడూ లేని విధంగా నివాస ప్రాంతాలపై దాడి చేయడం ద్వారా ఇజ్రాయెల్ తమ దుష్టబుద్ధిని చాటుకుందని ఆగ్రహించారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని, ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. పరిస్థితి చేయిదాటక ముందే తమతో చర్చలు జరపాలని స్పష్టం చేశారు. తాను చెప్పినట్టు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవన్నారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు ఒక అవకాశం తర్వాత మరో అవకాశం ఇస్తూ వచ్చామన్నారు.

ప్రపంచంలోనే ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని, అందులో అనేకం ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని తెలిపారు. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఆ దేశానికి తెలుసని, తరువాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు. అంటే ఒక విధంగా ఇజ్రాయెల్ దాడికి అమెరికా పూర్తిగా సమర్థిస్తున్నట్టే. ఇజ్రాయెల్ దాడులను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. ఇవి ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, భద్రతను బలహీనపరుస్తాయని ఆగ్రహించింది. ఈ దాడులతో ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలు, నిబంధనలను ఉల్లంఘించిందని తీవ్రంగా విమర్శించింది. ఇజ్రాయెల్ ఇరాన్ దేశాలకు చిరకాల మిత్రదేశంగా ఉన్న భారత్ ఈ దాడులకు తీవ్రంగా స్పందించింది. ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం కాకుండా, దౌత్యమార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత్ సూచించింది. ఇరుదేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు సాయం చేస్తామని చెప్పింది. ఇజ్రాయెల్ వైమానిక దాడులతో పశ్చిమాసియా మళ్లీ ఉద్రిక్తంగా మారడంతో ఈ రెండు దేశాల్లో నివసిస్తున్న భారత పౌరులను ఉద్దేశించి అక్కడి మన ఎంబసీలు అడ్వైజరీలు జారీ చేశాయి. ఎవరూ అనవసర ప్రయాణాలు చేయొద్దని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించాయి. స్థానిక అధికారులు చెప్పే భద్రతా ప్రమాణాలను పాటించాలని, ఎంబసీల సోషల్ మీడియా ఖాతాలను అనుసరించి తాజా సమాచాతెలుసుకోవాలని పేర్కొన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత శిబిరాలకు చేరుకొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించాయి. ఇరాన్ గత కొన్నేళ్లుగా భారీ ఎత్తున యురేనియం నిల్వలు చేస్తున్నట్టు బయటపడింది. 2003 వరకు ఇరాన్ రహస్య అణ్వాయుధాలను అభివృద్ధి చేసిందని పాశ్చాత్య దేశాలు నిరూపిస్తున్నాయి.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక నిబంధనలను ఇరాన్ ఉల్లంఘిస్తోందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఎఇఎ) బోర్డు గుర్తించింది. ఈ విధమైన ప్రకటన ఐఎఇఎ చేయడం గత ఇరవై ఏళ్లలో ఇదే తొలిసారి. ఈ మేరకు ఫ్రాన్స్ ప్రవేశపెట్టిన తీర్మానానికి బ్రిటన్, జర్మనీ, అమెరికా దేశాలతోపాటు ఐఎఇఎ బోర్డు గవర్నర్లు ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టింది. ఈ పరిస్థితి భారత్‌లో స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపించింది. శుక్రవారం భారీ నష్టాలతో ప్రారంభమైన సూచీలు అలాగే కొనసాగుతున్నాయి.ప్రారంభంలోనే సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 24,600 దిగువకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు 12 శాతం పెరిగాయి.

వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్ 12.6 శాతం పెరిగి 76.61 డాలర్లకు చేరుకోగా, బ్రెంట్ నార్త్ సీ క్రూడ్ 12.2 శాతం పెరిగి 77.77 డాలర్లకు చేరింది. చమురు ధరలు పెరగడమే కాకుండా చమురు సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడవచ్చునే ఆందోళనలు పెరిగాయి. దీంతో చమురు రంగ షేర్లు ఒత్తిడికి లోనవుతున్నాయి. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ షేర్లు 6.1 శాతం తగ్గి రూ. 299.20 వద్ద ట్రేడవుతున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ షేర్లు 3.9 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ షేర్లు 5.3 శాతం నష్టపోయాయి. ఒమన్ ఇరాన్ సముద్ర మార్గంలో హర్మోజ్ జలసంధి ద్వారా సౌదీ అరేబియా, యుఎఇ, కువైట్, ఖతార్, ఇరాక్, ఇరాన్ దేశాల నుంచి వివిధ దేశాలకు రోజుకు 2.1 కోట్ల (21 మిలియన్ ) బ్యారెళ్ల చమురు ఎగుమతి అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ వినియోగంలో ఇది 21 శాతం ఇక్కడి నుంచే సరఫరా అవుతోంది.

# సాహెూ సఫారీలు



**దక్షిణాఫ్రికా క్రికెట్‌లో నూతన అధ్యాయం! ఏండ్లకు ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న ఐసీసీ ట్రోఫీని సఫారీలు సగర్వంగా ఒడిసిపట్టుకున్న క్షణం. 27 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో టైటిల్ విజేతగా నిలిచిన వైనం. చారిత్రక లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను మట్టికరిపిస్తూ దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకున్న సందర్భం.**

దక్షిణాఫ్రికా క్రికెట్‌లో నూతన అధ్యాయం! ఏండ్లకు ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న ఐసీసీ ట్రోఫీని సఫారీలు సగర్వంగా ఒడిసిపట్టుకున్న క్షణం. 27 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో టైటిల్ విజేతగా నిలిచిన వైనం. చారిత్రక లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను మట్టికరిపిస్తూ దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకున్న సందర్భం.%నిర్దేశిత లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా..ఎయిడెన్ మార్క్మ్(136) సూపర్ సెంచరీతో అపురూప విజయం అందుకున్న సమయం. దుర్భేద్యమైన ఆసీస్ బౌలింగ్‌కు ఎదురొడ్డి నిలుస్తూ మార్క్మ్ వీరోచిత పోరాటం అసమానం. దిగ్గజాలకు సాధ్యం కాని అనితరసాధ్యమైన రికార్డును సొంతం చేసుకున్న తెంబా బవుమా నాయకత్వానికి అభిమానుల నీరాజనం. చోకర్స్ ట్యాగ్‌ను చెరిపేస్తూ దక్షిణాఫ్రికా కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన వేళా విశేషం.జూన్ 14, 2025..దక్షిణాఫ్రికా క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయ సందర్భం! ఎన్నో ఏండ్లుగా కండ్లు కాసేలా ఎదురుచూసిన క్షణం ఇన్నాళ్లకు సాకారమైంది. క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన చారిత్రక లార్డ్స్ మైదానం వేదికగా దక్షిణాఫ్రికా కొత్త చరిత్ర లిఖించింది. ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో టైటిల్ విజేతగా నిలిచి తమ చిరకాల కలను సాకారం చేసుకుంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను మట్టికరిపిస్తూ దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఐసీసీ ట్రోఫీని సగర్వంగా ముద్దాడింది. నిర్దేశిత లక్ష్యఛేదనలో సహచరులు విఫలమైనా తాను ఉన్నానంటూ మార్క్మ్ వీరోచిత సెంచరీతో దక్షిణాఫ్రికా విజయంలో కీలకమయ్యాడు. స్టార్ పేస్ త్రయాన్ని దీటుగా ఎదుర్కొంటూ మార్క్మ్ చారిత్రక ఇన్నింగ్స్‌తో కదంతొక్కిన వేళ లార్డ్స్ మైదానం..సఫారీల సంబురంతో కొత్త కలను సంతరించుకుంది.

లండన్: దక్షిణాఫ్రికా క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయం! ఇన్నాళ్లు అందని ద్రాక్షగా ఊరిస్తూ వస్తున్న ఐసీసీ ట్రోఫీ ఎట్టకేలకు దరిచేరింది. లార్డ్స్ మైదానం వేదికగా శనివారం ముగిసిన ఫైనల్లో దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై చిరస్మరణీయ విజయం సాధించింది. తద్వారా 27 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత సఫారీలు ఐసీసీ ట్రోఫీని సగర్వంగా దక్కించుకున్నారు. ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్యఛేదన కోసం ఓవర్‌నైట్ స్కోరు 213/2తో శనివారం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన దక్షిణాఫ్రికా 5 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది.ఓవర్‌నైట్ బ్యాటర్లు మార్క్మ్(207 బంతుల్లో 136, 14ఫోర్లు) సూపర్ సెంచరీతో కదంతొక్కగా, గాయాన్ని కూడా లెక్కచేయకుండా కెప్టెన్ తెంబా బవుమా(66) సాధికారిక అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. బవుమా, స్టబ్స్(8), మార్క్మ్ వికెట్లు కోల్పోయినా..బెడింగ్‌హామ్(21 నాటౌట్), కైల్ వెరినె(4 నాటౌట్) జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. స్టార్క్(3/66)మూడు వికెట్లతో ఆకట్టుకున్నాడు. అద్భుత సెంచరీతో జట్టు చిరస్మరణీయ విజయంలో కీలకమైన మార్క్మ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.నిర్దేశిత లక్ష్యఛేదన కోసం శనివారం ఆట కొనసాగించిన సఫారీలకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. గాయంతోనే ఇన్నింగ్స్ కొనసాగించిన బవుమా తన ఓవర్‌నైట్ స్కోరు ఒక పరుగు మాత్రమే జతచేస్తూ కమిన్స్ బౌలింగ్‌లో కీపర్ క్యారీకి క్యాచ్ ఇచ్చి మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో మార్క్మ్‌తో 147 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత వచ్చిన స్టబ్స్ కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలదొక్కుకోలేకపోయాడు. దీన్ని తమకు అనుకూలంగా మలుచుకున్న ఆసీస్ స్టార్ పేసర్ స్టార్క్..స్టబ్స్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి జట్టును పోటీలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశాడు.

స్టబ్స్ ఔటయ్యే సమయానికి సఫారీలు విజయానికి 41 పరుగుల దూరంలో ఉన్నారు. ఆ తర్వాత వచ్చిన బెడింగ్‌హామ్..మార్క్మ్‌కు జతకలిశాడు. ము ఖ్యంగా తొలి ఇన్నింగ్స్‌లో గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగిన మార్క్మ్ కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో తన సత్తాఏంటో చూపెట్టాడు. అయితే హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో మార్క్మ్ ఔట్ కావడంతో సఫారీ శిబిరంలో ఒకింత ఆందోళన చెలరేగింది. విజయానికి మరో 10 పరుగులు అవసరమైన దశలో వెరినె విన్నింగ్ షాట్‌తో దక్షిణాఫ్రికాకు చిరస్మరణీయ విజయాన్ని కట్టబెట్టాడు.



2: దక్షిణాఫ్రికాకు ఇది రెండో ఐసీసీ టైటిల్. 1998లో హ్యాన్సీ క్రానె నాయకత్వంలో దక్షిణాఫ్రికా ఐసీసీ నాకౌట్ ట్రోఫీ గెలిచింది.27: 1988లో నాకౌట్ ట్రోఫీ గెలిచిన దక్షిణాఫ్రికా 27 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి ఐసీసీ టైటిల్‌ను దక్కించుకుంది.

8: దక్షిణాఫ్రికా వరుసగా గెలిచిన టెస్టు మ్యాచ్‌ల సంఖ్య. డబ్ల్యూటీసీ చరిత్రలో ఇన్ని మ్యాచ్‌లు గెలువడం ఇదే తొలిసారి

9: కెప్టెన్‌గా తొలి 10 టెస్టుల్లో తెంబా బవుమా సాధించిన విజయాలు. అతని కంటే ముందు ఇంగ్లండ్ కెప్టెన్‌న చాప్‌మన్ మాత్రమే మొదటి 10 టెస్టుల్లో 9 గెలిచాడు.

136: లక్ష్యఛేదనలో మార్క్మ్ చేసిన స్కోరు. మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయి నాలుగో ఇన్నింగ్స్‌లో రెండో అత్యధిక స్కోరు చేశాడు. ఇంతకుముందు విండీస్ క్రికెటర్ రాయ్ ఫ్రెడెరిక్స్(138) టాప్‌లో ఉన్నాడు.

4 : ఐసీసీ టోర్నీల్లో ఫైనల్లో ఓడిపోవడం ఆస్ట్రేలియాకు ఇది నాలుగో సారి. 1975, 1996 వన్డే వరల్డ్‌కప్‌లకు తోడు 2010 టీ20 వరల్డ్‌కప్‌లో ఆసీస్ ఓడింది.

దక్షిణాఫ్రికా క్రికెట్‌లో నవశకానికి నాంది పడింది. క్రికెట్‌కు పుట్టినిల్లుగా పేరు గాంచిన లార్డ్స్ మైదానం ఇందుకు వేదికైంది. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలనే చందంగా 1999 వన్డే ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన అనూహ్య ఓటమికి దక్షిణాఫ్రికా ఇన్నేండ్లకు బదులు తీర్చుకుంది. అనాడు గెలిచే మ్యాచ్‌ను చేజేతులా వదిలిపెట్టుకున్న సఫారీలు ఈసారి అలాంటి తప్పును మళ్లీ పునరావృతం చేయకుండా జాగ్రత్త పడారు. నిషేధం నుంచి బయటిపడి 1991లో తిరిగి తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన నాటి నుంచి నేటి వరకు దక్షిణాఫ్రికాకు ఐసీసీ టోర్నీలు ఎన్నడూ కలిసి రాలేదు. 1992 వన్డే ప్రపంచకప్‌లో వరుణుడు విలన్‌గా మారి వారి తలరాత తలకిందులు చేస్తే ప్రతీ టోర్నీలో వారిని అదృష్టం వెక్కిరిస్తూనే వచ్చింది. 1998లో హ్యాన్సీ క్రానె కెప్టెన్సీలో అందరి అంచనాలు మారుస్తూ నాకౌట్(చాంపియన్స్ ట్రోఫీ) ట్రోఫీ రూపంలో దక్షిణాఫ్రికాకు తొలి ఐసీసీ టైటిల్ దక్కింది. అప్పటి నుంచి దాదాపు ప్రతీ మేజర్ టోర్నీలో సఫారీలకు నిరాశే ఎదురైంది. అద్భుత ప్రతిభ కల్గిన ప్లేయర్లు ఉన్నా..అదృష్టం కలిసిరాక టైటిల్‌కు ఆమడ దూరంలో నిలిచిన సందర్భాలు కోకొల్లలు. అటు పురుషులతో పాటు మహిళల టోర్నీల్లోనూ ఓటములతో దక్షిణాఫ్రికా 'చోకర్స్' ముద్ర మూటగట్టుకుంది. వెస్టిండీస్ వేదికగా నిరుడు జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లోనూ భారత్ చేతిలో ఓటమిపాలైంది. ఈఏడాది ఆరంభంలో జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో సెమీస్‌లోనే వెనుదిరిగింది.

ఇలా చెప్పుకుంటూ పోతే దక్షిణాఫ్రికాకు ఉన్న దురదృష్టం ప్రపంచంలో మరే జట్టుకు లేకపోవడం. అయితే వీటన్నింటికి ఫుల్‌స్టాప్ పెడుతూ, తమ అదృష్ట రేఖలను మార్చుకుంటూ సఫారీలు ఎట్టకేలకు తమ ఐసీసీ ట్రోఫీ కలను సాకారం చేసుకోవడంలో సఫలమయ్యారు. మెగాటోర్నీల్లో కొరకరాని కొయ్య అయిన ఆస్ట్రేలియాను ఓడిస్తూ డబ్ల్యూటీసీలో చాంపియన్‌గా నిలిచి ఇన్నాళ్లుగా తమపై ఉన్న చోకర్స్ ముద్రను చెరిపేసుకున్నారు. ఈ క్రమంలో దిగ్గజాలకు సాధ్యం కాని రికార్డును కెప్టెన్ బవుమా చేతల్లో చేసి చూపెట్టాడు.

# మన పలుకుబడికి పట్టం



తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కునారిల్లిన సమాజం నుంచి మొదలుకొని అంటే 1930వ దశకం నుండి 2007 దశకం సగం కాలం వరకూ యశోదారెడ్డి మూడు తరాలనూ, ఆ తరాలలో వచ్చిన అనేక మార్పులనూ గమనించారు.

ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు తలలు పండిన వారి అనుభవరాశిని కాచి, వడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపు సొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి, ప్రాణధాతువుల వంటివి అంటారు యశోదారెడ్డి.

తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కునారిల్లిన సమాజం నుంచి మొదలుకొని అంటే 1930వ దశకం నుండి 2007 దశకం సగం కాలం వరకూ యశోదారెడ్డి మూడు తరాలనూ, ఆ తరాలలో వచ్చిన అనేక మార్పులనూ గమనించారు. గ్రామాల్లో, పట్టణాల్లో వేగవంతంగా వచ్చిన మార్పులు, కుటుంబాల్లో వాటి భావజాలాల్లో వాటి ప్రభావాలూ, తదనుగుణంగా వచ్చిన మార్పులనూ గుర్తించిన ఆమె వాటన్నింటిని తన కథల్లో ప్రస్ఫుటింపజేస్తూ ప్రస్తావించారు. ఆచార్య పాకాల యశోదారెడ్డి 1929 ఆగష్టు 8న మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లి గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి కత్తి కాశిరెడ్డి, తల్లి సరస్వతమ్మ. గ్రామంలో అందరూ ఆమెను ఎచ్చా, ఎచ్చమ్మా అని పిలిచేవారట.

తెలుగు నుడికారాన్ని గురించి ఈ తెలంగాణ భాషా ప్రేమికురాలు ఏమంటారంటే 'ఇప్పటి మన వ్యవహార భాష సామెతల సొంపును, నుడికారపు సొగసును, జాతీయపు బిగువును కోల్పోయి కేవలం అభిప్రాయ ప్రకటనకు ఉపకరణ రూపంలో యాంత్రికంగా మారింది. ఈ స్థితి అనేక భాషల ప్రభావంతో సంభవించిన దారిద్ర్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ అసలు సిసలైన తెలుగు భాషా రుచిని ఆస్వాదించ దలిచితే తెలంగాణపు తెలుగును చదవండి, వినండి' అంటారు.

తెలంగాణ తొలితరం కథ రచయిత్రి యశోదారెడ్డి స్థానం తెలుగు కథా సాహిత్యంలో విశిష్టమైనది. తన బాల్య జీవిత ప్రభావం వల్ల యశోదమ్మకు గ్రామీణ, యాస, భాషలపైన పూర్తి మక్కువ ఏర్పడింది. యశోదమ్మ నుంచి 'ఎచ్చమ్మ'గా మారిపోయిన ఆ పల్లె కోయిల దగ్గరున్న అతిపెద్ద ఆయుధం కలం. ఆ కలం నిండా మధు రమైన తెలుగు పదబంధాలు, జాతీయాలు, నుడికారాలు, సామెతలు, పలుకుబడులు, కతలు. సహజమైన జీవిత దృశ్యాలు, ఘటనలు, అనుభవాలను చిక్కనైన భాషా సొగసులతో పొదిగి కథా రచన గావించిన రచయిత్రి యశోదమ్మ. ఇప్పటికే చాలా వరకు జన వ్యవహారంలో నుంచి తొలిగి ఎక్కడో కొన ఊపిరితో ఉన్న పలుకుబడి ఊపిరిపోకుండా కాపాడేందుకు 'ఎచ్చమ్మకతలు' కథల సంపుటిని తీసుకువచ్చారు. అందుకొరకు 'నీ,నా' భేదాలను మాని విశాల దృక్పథంతో, సమదృష్టితో పరిశీలించగలరని మనవి అంటూ 'ఎచ్చమ్మకతలు' కథా సంపుటికి తమ మనసులోని మాటను 'నా మాట' రూపంలో తెలిపారు యశోదారెడ్డి. దీనిలోని కతలను 1950లో దక్కన్ రేడియోలో 'మహాలక్ష్మి ముచ్చట్లు'గా ఆమె వినిపించారు. ఈ కతలలో నుంచి మచ్చుకు రెండు కతల సారాంశాన్ని పరిశీలిద్దాం.

'కాలం చెప్పిన తీర్పు' : ఈ కథ గ్రామంలో ఒక 'దొర వ్యవస్థ'. గ్రామంలో గోవిందు, అతని భార్య వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. వారి కొడుకు ఎలమంద, కోడలు బీమమ్మ వారి కొడుకు కోదండం. వారందరికీ దొర కుటుంబం కలిగించిన ఇబ్బందులతో పాటు నిబద్ధతతో, శ్రమతత్వంతో బీమమ్మ కుటుంబం ఎదిగిన తీరును కండ్ల ముందుంచుతుంది. ఎలమంద పొలం పని చేస్తూ పాముకాటుతో చనిపోతాడు. నర్సయ్య పంతులు మాట మీద బీమమ్మకు కొంత భూమిని ఇచ్చి ఆమె కొడుకు కోదండాన్ని తన కొడుకుతో పాటు చదివిస్తాడు దొర గోపాల్‌రావు. గోపాల్‌రావు గుండెపోటుతో మరణించడంతో పెత్తనం దొరసాని పాపమ్మ చేతికొస్తుంది. ఆమె దృష్టి బీమమ్మ కష్టంతో సాగు చేసుకుంటున్న కూరగాయల తోటపై పడుతుంది. కరణం భార్య అండమ్మ సహాయం తో పాపమ్మ ఆమె గుడిసెనూ, తోటనూ నాశనం చేయిస్తుంది. అంతే కాదు పరీక్షల సమయంలో కోదండాన్ని పిలిపించి అతని చదువును చెడగొట్టాలనుకుంటుంది. అది తెలిసి బీమమ్మ దొరసానిని ఛీత్కరించుకుంటుంది.

కొన్నేండ్లు గడిచాక ఆగష్టు15న ఆ ఊరిలో జెండావిష్కరణ బాధ్యత కొత్తగా వచ్చిన డిప్యూటీ కలెక్టర్ కోదండంపై పడుతుంది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఆ ఊరికి వచ్చిన కోదండం ముందుగా బీమమ్మకు, నర్సయ్య పం తులు కాళ్ళకు దండం పెట్టి, తనకు వేసిన దండ[illegible]టికి పోయి ఆయన ఫొటోకు వేస్తాడు. ఆ సంఘటన చూసిన పాపమ్మ తాను ఒక హీనమైన ప్రాణిగా భావించుకుంటుంది. పెద్ద దొర రాసిచ్చిపోయిన భూమి పట్టా కాగితాలను దొరసాని చేతిలో పెట్టి 'అమ్మా మ నుషుల్ని మనుషుల్లా చూడడం నేర్చుకోండి. కాలం మారింది. వెనకటి జులుం చెల్లదు, ఎద మెత్తన మంచిది. అని దండం పెట్టి తన వాహనం లో తల్లిని, నర్సయ్య పంతులునూ తీసుకొని వెళ్ళిపోతాడు కోదండం. ఈ కథలో కాల మే తీర్పు చెప్తుంది.

దొరా నన్ను అమ్ముకోకు : ఈ కథ ఊరిలో మంచిగా బతుకుతున్న పరమేశం, అతని భార్య సీతమ్మ, దోస్తుగా వచ్చి సీతమ్మపై కన్నేసి పరమేశం జీవితాన్ని తప్పుదారి పట్టించ జూసిన ఒక దుర్మార్గుడి చుట్టూ అల్లిన కథ. దోస్తు మాటలతో ప్రభావితుడైన పరమేశం తన వేషాన్నీ, పద్ధతులనూ మార్చుకుంటాడు. సీతమ్మను అంతగా పట్టించుకోడు. అయినా అతని తప్పిదాలన్నీ మరచి సీతమ్మ భర్తను ప్రేమిస్తూనే ఉంటుంది. ఆహారపు అలవాట్లతో సహా జీవన విధానాన్ని మార్చేసిన ఆ దోస్తు పలు ప్రలోభాలతో పరమేశంను ఏమార్చే ప్రయత్నం చేస్తాడు. 'గుడికుప్ప' దగ్గర రోడ్డు ప్రారంభోత్సవానికి మినిష్టరును ఆహ్వానిస్తారు. ఆ సందర్భంగా అక్కడ మినిష్టర్‌కు, ఇతర అధికారులకూ సీతమ్మ చేసిన వంటలు బాగా నచ్చుతాయి. పరమేశాన్ని దగ్గరకు పిలిచి 'సూడు పరమే శం నీవు అదృష్టవంతుడివి. సీతమ్మ నీకు పెండ్లామైంది. ఆ తల్లి అసొంటి చేదోడు ఉండంగ నీకేం కొదువయ్య ! అన్ని ఏర్పాట్లు బందోబస్తుగనె నడ్సినవి' అంటూ సెబా సు పలికి వెళ్తాడు. మిగిలిన వాళ్లకు తిండి తిప్పలు చూ స్కోటంలో మునిగిపోయిన పరమేశం దోస్తు కోసం వెతుకుతాడు. ఆ సమయంలో పరమేశంకు అతని భార్య సీత గుర్తొస్తుంది. ఏదో తప్పు చేస్తున్నట్లనిపిస్తుంది. ఈ పూట కు సీత నేను కల్సి భోజనం చేస్తం అనుకుంటూ ఇంట్లోకి పోతుంటే సీతతో అసభ్యంగా మాట్లాడుతున్న దోస్తు గొం తు వినిపిస్తుంది. ఆ క్షణంలోనే వచ్చిన పరమేశంను జూసిన సీత తన సేయి వట్టిన ఆ దోస్తును గజ్జికుక్కను చూసి సీదరించుకుని, పురుగును దుల్పరిచ్చినట్టు దుల్పరిచ్చి నీకెంత ధైర్నంరా? అనుకుంటూ ఇడిపిచ్చుకొని పరమేశాన్ని అల్లుకుంట దొరా! నన్నుగూడ అమ్ముకోకు అంటుంది. దోస్తును నిప్పులొలుకుతున్న చూపు జూస్తా డు పరమేశం. ఆ సూపును తట్టుకోలేని దోస్తు జారుకుంటాడు. తప్పు తెలుసుకున్న పరమేశం 'సీతా.. చచ్చిన పామును కొట్టకు' అంటూ పశ్చాత్తాపంతో సీతతో లోపలికి నడుస్తాడు. ఈ కథల్లోని సంభాషణలన్నీ తెలంగాణ భాష, యాసల సంస్కృతికి అద్దం పడతాయి. అనితరసాధ్యమైన కథారచన, శైలి, ఇతివృత్తం, రూప నిర్మా ణం, భాషాధారలన్నీ కూడా యశోదారెడ్డి ప్రత్యేక లక్షణాలు. కథలన్నీ సానుకూల మార్పును కోరుకునేవే. ఆలోచింపజేసేవే. తెలంగాణ భాష, యాస పట్ల ప్రే మను మమకారాన్ని కలిగించేవే. అసలు సిసలైన భాషతో, యాస తో కూడిన యశోదమ్మ సాహిత్యాన్ని, తెలుగు భాషా రుచి ని ఆస్వాదిద్దాం. 'నాకు సాధ్యమైనంత వరకు రేడియో ప్రసంగాల ద్వారా ఈ మాట తీపిని ప్రసారం చేయడం జరిగింది. మా ఊరి ముచ్చట్లు తర్వాత ఇది రెండో కథా సంపుటి. యాస ముసుగులో దాగిన ఆణిముత్యాలను ఏరి తెలుగు సాహితీ సుందరిని అలంకరిస్తారనే ఆశతో ఈ కృషి చేయడం జరిగింది' అన్న మన యశోదమ్మ ఆశలను, ఆకాంక్షలను అర్థం చేసుకుని, అక్కున చేర్చుకుందాం.

# పక్షి వాలే గానమొకటి...



ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుండు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా
ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా
పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది
కదా!



మత ఘర్షణలతో మారణహోమం
చెప్పేది ప్రజాస్వామ్య నీతులు...
చేసేది ధనస్వామ్య చేతలు
భిన్నత్వంలో ఏకత్వంలా కలిసిమెలిసి
జీవిస్తున్న మతాల మధ్య మత ఘర్షణలు..
మారణహోమం సృష్టించటానికి
లౌకిక భారతదేశాన్ని 'హిందుత్వ' రాష్ట్రంగా
మార్చేందుకు ఆర్ఎస్ఎస్ పథకం
'ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే చట్టం' పేరుతో
ముస్లింలను ఒంటరి చేయటమే అసలు కుట్ర
దానికి ఆయుధం యుసిసినే
మత విశ్వాసాలు.. సామాజిక న్యాయం,
జీవనశైలి, సాంస్కృతిక విభేదాలతో
వ్యక్తిగత చట్టాలు, హక్కులు,
కుటుంబ సంబంధాల నిర్ణయం
వాటి విచ్ఛిన్నానికే కేంద్రం కంకణం
అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం
కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలే లక్ష్యం
ఏకరూప పౌరస్మృతి కోసమే ఆరాటం
ఆర్ఎస్ఎస్ ప్రణాళికతో వచ్చే ఎన్నికలే లక్ష్యం

# స్త్రీవాదం సంఘటిత పరచిన కవిత్వం



జీవితమనేది ఒక అద్భుతమైన గాథ. ఈ గాథలోని పాత్ర కలలు కనాలి. కలలు కూడా కననివ్వని, కన్న కలలను దోచుకొని అణగదొక్కే ఒకానొక సమాజం ఉన్నంతవరకూ మహిళాలోకం అభివృద్ధి దిశలో పయనించలేదు. ఈ కుట్రలను ఛేదించాలంటే, బీ వైజ్, బీ బ్రేవ్, బీ ట్రిక్కీ అనేలా ఉండాలి. ఈ సత్యాన్ని గ్రహించి కొత్త అడుగులు వేస్తేనే స్త్రీ సమాజం మనగలుగుతుంది. ఇదే ప్రయత్నం చేస్తున్నది ప్రస్తుత స్త్రీ సమాజం అని చెప్పేదే 'సంఘటిత' శక్తి! నేను ఎగురగలనా అనే సందేహం నీకు వచ్చిన మరుక్షణం ఆ పని ఎన్నటికీ చేయలేని స్థితిలో నీవు పడతావు అనే మాటను తరచి చూసుకోవాలి. నువ్వు నడవగలిగినంత, నువ్వు మాట్లాడగలిగినంత, నువ్వు ఎగురగలిగినంత%ా%. ఎగురలేకపోతే చింతించనక్కర లేదు. ఎంత ఎత్తుకు ఎగురగలిగితే అంత. నిజాయితీని తలకెత్తుకున్నవాళ్లు సోపానాలను ఎదురేగుతూ ఎక్కేస్తారు. ఈ సోపానాలు ఏవో తెలిపే కవిత్వమే, కథలే స్త్రీవాద సాహిత్యం. కౌటుంబిక జీవన వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చే దేశం మనది. స్త్రీ, పురుషులిద్దరూ సమానస్కంధులు. కానీ ఇండ్లల్లోనే ఆడవాళ్లను సమానంగా చూడరు. ఆఫీసులు,కాలేజీలు, రాజకీయాల్లో ఎక్కడై నా అంతే. అందుకే కలాలెత్తాల్సి వచ్చింది. పురుషాధిక్యాన్ని విమర్శిస్తుంది స్త్రీవాదం. పురుష సమాజాన్ని కాదు. ఇది జెండర్‌డిస్క్రిమినేషన్‌కు నిరసన అంతే. 'రెండు కండ్లనుంచి చూపులు సూదుల్లా వచ్చి/ మాంసపు ముద్దలపై విచ్చలవిడిగా తిరుగు తుంటా యి/ కనిపించినప్పుడల్లా కంపరం పుట్టేలా/ ఒంటి మీద చూపులు చెదల్లా పాకుతుంటాయి' (చూపులు), జయప్రభ ఎప్పుడో రాసిన ఈ కవితను ఇక్కడ తప్పనిసరి గుర్తు చేసుకోవాలి. స్త్రీవాదం ఎందుకు అవసరం అంటే ఇదిగో ఇందుకు! ఈ పంక్తుల్లోని భావాన్ని విడమరిచి చెప్పకున్నా తెలిసిపోతుంది. అందుకే, 'ఈ దేశంలోని ఆడవ'అమ్మా/ కాలేజీలో ఎవడో వెంటపడుతూ/ బంగారం అంటూ పిలుస్తున్నాడే/అని చెప్పాలనుంది కానీ భయం/చెబితేనువ్వెందుకు దిక్కులు చూస్తున్నావని/అమ్మ తిడుతుంది.' (బంగారం) కవిత ఇలా సాగుతుంది. అవకాశం కోసం కాచుక్కూచునే ప్రబుద్ధులున్న లోకం ఇది! విషపాత్కులుంటారు. పసిగట్టాలి,తరిమికొట్టాలి. ఇవే ఆడపిల్లలకు చెప్పాల్సిన పాఠాలు.

'నీ ఇంటికి వెలుపల దీపమయ్యే/ ఆమె మనసే మిటో గుర్తించని అహంతో/ ఓ భ్రమలో ఉన్నావు / నీ మనోదర్పణం లోంచి చూడు/ మనకు మనమే ఆయుధాలం'(చీకటి దీపస్తంభం) అమ్మనైనా, భార్య నైనా మనసుతో చూడాలి కదా. ఇదీ కవయిత్రి భావన! ఇక మరో కవిత 'ఆకాశంలో సగమంటే నమ్మి / అధికారపీఠాల వాటాల వెతుకులాటలో/ అనివార్యంగా తప్పిపోతూనే ఉన్నాను' (తప్పిపోయాను) కవిత సమకాలీన పరిస్థితులకు అద్దం పడ్తున్నది. ఏ దేశచరిత్ర చూసినా ఆడవాళ్లే ఆడవాళ్ళ హక్కుల కోసం పోరాడాల్సి వస్తుంది. మన దేశంలో సంప్రదాయాల, ఆచారాల పేరు చెప్పి ఆడవాళ్లను అణగదొక్కుతున్న వైనాన్ని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. ఏ కులం తీసుకోండి, ఏ మతం తీసుకోండి. ఆడవాళ్ళ పరిస్థితి అంతా ఒకే తీరు. ఇక సామాజిక కోణంతో చూస్తే అంతులేని విషాదమే స్త్రీల జీవితంలో ! 'రోజ్‌దార్‌లందరి మత్తును విడగొడ్తాయి / ఆమె చేతులు / ఫజర్ నమాజ్ తరువాత / సేద తీరుతారు / ఆమె తప్ప / బేర్‌దార్‌ల కోసం మళ్లీ కదం తొక్కుతాయి ఆమె చేతులు' (నిరామయ సైరన్ ఆమె) ఎంతటి ఆవేదన ఉన్నదీ కవితలో! ఆడవాళ్ల నెలసరి బహిష్టు ఎంతో అవస్థను తెచ్చి పెడ్తుంది. అయినా ఏ పనులూ ఆగవు. అందుకే ఓ కవిత లా ప్రశ్నల నుంచి సలహా కూడా అవుతుంది. 'అప్పుడప్పుడు అరిస్తే అర్థం చేసుకో/ ఎప్పుడైనా గోల చేస్తే / కాస్త గోప్యంగా ఉంచు/ ఒక్కసారి ఆమె నిశ్శబ్దపు ఘోషను విను' (శ్వేత రుధిరం) కవిత్వం కనువిప్పును కలిగించాలి. ఈ సంఘటిత సంకలనం ప్రతి వాక్యం ప్రతిభావం కోట్ల కోట్ల సత్యాల్ని మోసుకొచ్చింది. ఇందులోని కవితా శీర్షికలే కవితామయంగా ఉన్నాయి. మచ్చుకు 'సాధారణ గృహిణి కాదా సర్వోన్నత శక్తి', 'నడుస్తున్న చరిత్ర', 'అలసిన మనసు', 'గాయాలగని', 'మోకరిల్లిన సింహం', 'చైతన్యానికి రెక్కలు మొలవాలి', 'మాక్క ముక్కుపుల్ల గీన్నే పోయింది', 'ఆగామి కాలం ఆమెదే', 'దగాపడ్డ పూవు', 'ఆమె గొంతుకనై', 'నేనెట్లా అపవిత్రనౌతా', 'కొలిమి బంధం','సమాప్త గీతం', 'చిక్కటి రేఖ', 'వెంటిలేటర్ జీవితాలు', 'ఆమె అచ్చంగా ఆమెకే తెల్సు', 'ఆకాశంలో సగం నేను', 'సుమబాలలు స్వయం సిద్ధలుగా' వంటి కవితల పేర్లే ఆలోచనాత్మకంగా ఉన్నాయి. ఇక కవిత్వం ఎంత బాగుంటుందో ఆలోచించవచ్చు. ఎన్నిరకాలుగా స్త్రీలు వేదనలకు గురవుతున్నారో ఈ పేర్లే చెప్తాయి. 'ఆమె గగనంలో విహంగమా', 'ఆమె ఇప్పుడో ఫ్యాషన్ ఐకాన్', 'వదిలేయాల్సి వచ్చిన ఇల్లు','మనకు మనమే ఆయుధాలం', 'అమ్మనై అడుగుతున్నా','మార్నింగ్ సాగా', 'ఇప్పుడున్న కర్తవ్యం', 'లాక్ డౌన్ అమ్మ', 'మగువ అంతర్యుద్ధం', 'జగన్నాథ రథచక్రాలు' ఇలా ఒక్కో శతఘ్ని తప్పుడు ఆలోచన ల్ని చీల్చి చెండాడేలా ఉన్నాయి


# పక్షి వాలే గానమొకటి...





ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుండు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా
ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది కదా!